VISALAANDHRA Phone 3301 ఉదయం * * Regd No; H 203

"విశాలాంధ్ర" చందా వివరాలు

దినపత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు. 51-00
6 నెలలకు	రు. 22-00	రు. 25-50
3 నెలలకు	రు. 11-25	రు. 12-75
నెలకు	రు. 3-75	రు. 4-25

విశాలాంధ్ర

302739

సంపుటి 18, సంచిక 74] విజయవాడ 13—6—1968 గురువారం [6 పేజీలు 12 పై.

ప్రారంభం-17-6-1968
శ్రీవాణీ బాలవిద్యాలయము
గోపిచెట్టులు కొయ్యపేట, సూర్యారావుపేట, విజయవాడ-2.
కిండర్‌గార్టెను తరగతులు మరియు ప్రైమరీ తరగతులకు శిక్షణయివ్వబడును
దరఖాస్తులకు చిరునామా:
సూపరింటెండెంటు-యస్.సీతారామమ్మ B.A., L.T.
(Retired Regional Deputy Director of Public Instruction)

ప్రభుత్వోద్యోగులతో సమంగా ఆర్.టి.సి. కార్మికులకు డి.ఎ. యివ్వాలని డిమాండ్

ఈ విషయంలో ప్రభుత్వ వివక్షకు ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శివర్గం తీవ్ర ఖండన

హైదరాబాద్ జూన్ 11

కేంద్ర ఉద్యోగులతో సరిసమానంగా తన ఉద్యోగులకు కరువుభత్యం యివ్వడానికి నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆర్ టి సి పనివారిపట్ల ప్రదర్శిస్తున్న వివక్షను నేడిక్కడ సమావేశమైన ఏ పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శివర్గం తీవ్రంగా నిరసించింది.

ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షులు శ్రీ పుట్టం మోహనరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్రోద్యోగులకు కేంద్రంతో సమంగా కరువుభత్యం యివ్వడానికి నిర్ణయించిన ప్రభుత్వ ధోరణను కార్యదర్శివర్గం హర్షించింది. అయితే యీ విషయంలో ఆర్. టి. సి. పనివారిపట్ల వివక్ష చూపినందుకు తన నిరసనం వ్యక్తం చేసింది.

కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన విధంగా పెంచిన కరువుభత్యాన్ని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు 1967 నవంబరు నుండి అమలు పరచకపోవడం శోచనీయమని కార్యదర్శివర్గం అభిప్రాయపడింది.

ఆర్. టి సి పనివారికిసూడా కేంద్రంతో సరిసమానంగా కరువుభత్యం మంజూరు చేయాలనీ (ప్రావిడెంటు ఫండు సౌకర్యాన లేకుండా), జీవనవ్యయసూచికతో జతపరచి కరువుభత్యం చెల్లించే పద్ధతిపైన యూనియన్‌తో ఒప్పందానికి రావాలనీ లోగడ డి. ఎ లో జరిగిన అవకతవకలను సరి చేయాలనీ, పీస్ కార్పొరేషన్‌ను కోరాడు.

చిరకాలంగా అసరిమ్యుత వేతనాలపుః వరిశీంచ, సమస్యను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలనికూడా యీ సమావేశం కార్పొరేషన్‌ను డిమాండ్ చేసింది

వారణాసిలో పోలీసు కాల్పులు

ముగ్గురి మరణం: కర్ఫ్యూ విధింపు

వారణాసి, జూన్ 11

ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో వి పుజీఫూర్‌వద్ద సుమారు 800 మంది అల్లరి మూకలపై పోలీసులు కాల్పులు జరపడం కారణంగా ముగ్గురు మరణించారు. మరో ఇద్దరికి గాయాలు తగిలాయి.

ఈ ఘటన జరిగిన తర్వాత రాత్రి 12 గంటలవరకు కర్ఫ్యూ విధించారు.

బస్సుతో రైలు ఇంజన్ ఢీ

12 మందికి గాయాలు

బొంబాయివద్ద

బొంబాయి, జూన్ 11

బొంబాయి సమీపంలో సాధ్రీ సెల్వార్ స్టేషన్ మధ్యలోలెవెల్‌క్రాసింగ్‌వద్దఈరోజు ఉదయం ఓక రైలు యింజన్, ప్రయాణికులతో నర్సీపుకు చెందిన ఒక బస్సును ఢీ కొట్టిన ప్రమాదంలో, ఇంజన్ డ్రైవర్‌తో సహా 12 మంది గాయపడ్డారు.

సైగాన్ నడిబొడ్డుపై రాకెట్ దాడి

వియత్నాంగ్ దళాలచే

సైగాన్, జూన్ 11

దక్షిణవియత్నాం రాజధానినగరం నడిబొడ్డుపై వియత్నాంగ్ దళాలు నేటి ఉదయాన రాకెట్ లతో మోర్టార్లతోను దాడి జరిపాయి. రాకెట్ దాడులవలనగా 23 మంది వ్యక్తి చెందినట్లు 103 మందికిపైగా గాయపడ్డట్లు తొలివార్తలు తెలుపుతున్నవి.

30 లక్షల జనాభా గల ఈ నగరంపై గత నెలరోజులుగా రాకెట్ దాడి జరిగింది అయితే గతంలో దాడులన్నీ చీకటి పుండగానే జరిగాయి.

నష్టాల వివరాలు తక్షణం అధికారులు వెల్లడించకపోయినా అధికంగానే వుండగల వని భావింపబడుతుంది.

సైగాన్ మధ్యలోని అధ్యక్ష కార్యాలయ భవనంపైకి ఈ రాకెట్ దాడి ఉద్దేశించినట్లు కన్పిస్తున్నది. అనేక రాకెట్లు ఈ ప్రాంతంలో పేలినవి.

అమెరికా రాయబార కార్యాలయానికి 50 గజాల దూరంలో ఒక రాకెట్ పేలింది. అయితే ఆ కార్యాలయానికి నష్టం నష్ట వింతలేదు.

సైగాన్ విమానాశ్రయం ముందర ఒక రాకెట్ పేలి మూడుగాయాలు దగ్గరైనవి. జాతీయ సైనికశాఖ కార్యాలయం కిటికీలు బద్దలైనవి.

అత్యధిక రాకెట్లు రష్యన్ తయారీ 122 మిల్లిమీటర్ల రకమని. ఒక్కొక్కటి 100 పౌన్లు వుంటుందని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు. ఈ రాకెట్లకు 7 మైళ్ళ దూరం వరకు వెళ్ళగల శక్తి వుంటుంది. సైగాన్ మధ్య భాగానికి తూర్పుగా 8 మైళ్ళ దూరంనుంచి నేటి రాకెట్ దాడి జరిగిందని ఆ ప్రతినిధి చెప్పారు.

కార్మండులో ప్రేలుడు

ఏడుగురి దుర్మరణం

కార్మండూ, జూన్ 11

విన్న యిక్కడ ఒక సైనిక మందుగుండు సామాగ్రి గిడ్డంగిలోసంభవించిన పెద్ద పేలుడు ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు అక్కడి కక్కడే దుర్మరణం పాలైనారు.

రొడీషియాపై గట్టి ఆంక్షలు

బ్రిటన్ ఉత్తర్వు

లండన్, జూన్ 10

రొడీషియా మైనారిటీ ప్రభుత్వంతో తమకు మిగిలివున్న సంబంధాలన్నింటిని త్రెంచుకొనేందుకు రొడీషియాపై గట్టి ఆంక్షలు విధించ వలసిందిగ బ్రిటీషు ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసింది.

నల్లొండజిల్లాలో జీతాలందని ఉపాధ్యాయులు

జిల్లా పరిషత్, సమితులలో

హైదరాబాద్ జూన్ 11

నల్గొండజిల్లాలో జిల్లాపరిషత్‌లు ఎంపాయికి సమితులకు చెందిన పాఠశాల ఉపాధ్యాయులకు 1968 మే నెల జీతాలు చెల్లింపబడలేదు.

ఈవిధంగా ఉపాధ్యాయులకు వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్యామసుందరరావు పత్రికా ప్రకటన గావించారు.

ప్రభుత్వంగాని, లోకల్ బాడీలుగాని ఉపాధ్యాయులకు వేతనాల చెల్లింపులో సాధారణంగా జరుగుతున్న జాప్యంయొక్క తీవ్రతను అర్థం చేసుకున్నట్లులేదు.

ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు గందరగోళ పరచి వేతనాల చెల్లింపులో మరింత జాప్యాన్ని కల్గిస్తున్నాయి.

రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ ప్రతినిధి వర్గం విద్యాశాఖ కార్యదర్శికి, ఆర్థిక శాఖ కార్యదర్శికి పి మోహన్ రెడ్డి మెమోరాండం సమర్పించారు.

ప్రతినిధి వర్గానికి శ్రీ జి. తిరుపతిరెడ్డి నాయకత్వం వహించారు. జిల్లా పరిషత్, పంచాయితీ సమితులలోని ఉపాధ్యాయుల వేతనాల చెల్లింపు విధానంపై ఆ మెమోరాండంలో వివరించబడింది.

వేతనాల బిల్లులను లోకల్‌ఫండ్ ఆడిట్ అనిస్టంటు ఎగామినర్‌కు ప్రీ ఆడిట్ నిమిత్తం చుట్టుపక్కల ఎంపీ పీ వారికి బదులుగా బిల్లులపై క్రింది ఉద్యోగులు సంతకాలు చేసిన అనంతరం చెల్లింపులు జరిపే అధికారం డి. డి. వో లకూనూ, జిల్లా పరిషత్ డిప్యూటీ కార్యదర్శులకూనూ ఇవ్వవచ్చునని మెమోరాండం సూచించింది.

సాగర్ ప్రాజెక్టుకు కేంద్ర రుణం

న్యూఢిల్లీ, జూన్ 11

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రస్తుత సంవత్సరంలో వినియోగించేందుకు కేంద్ర ఇరిగేషన్ మంత్రిత్వశాఖ రు. 2 లక్షల రుణాన్ని మంజూరు చేసింది.

ఈ రుణంపై సంవత్సరానికి 5.75 శాతం వడ్డీరేటు వుంటుంది. వడ్డీతోసహా ఈ రుణాన్ని 20 సంవత్సరాల వాయిదాలలో చెల్లించాలి. 11 వ సంవత్సరం నుండి రుణాన్ని చెల్లించడాన్ని ప్రారంభించాలి.

1965.66 నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టుపనుకు కేంద్రం మంజూరుచేసిన రుణం రు. 142, 16, 49, 000 లు అన్న ప్రాజెక్టుపనుకు కేంద్రం మంజూరుచేసిన రుణం రు. 142, 16, 49, 000 లు అన్న జరగలేదని కూడా అనుమతి తెలియజేస్తుంది.

అకునూరులో హరిజనుని హత్య

కేసు దర్యాప్తులో పోలీసుల తాత్సారం

చెరియాల కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ బి. అబ్రహాం తీవ్ర విమర్శ

హైదరాబాదు, జూన్ 11

జనగాం తాలూకా అకునూరు గ్రామంలో గతమాసం 18వ తేదీన తాండెం నారాయణ అనే హరిజన వ్యవసాయ కార్మికుని హత్య సందర్భంగా కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ బి. అబ్రహాం ఈ నెల 5 వ తేదీన ఆ గ్రామంవెళ్లి దర్యాప్తు జరిపారు.

జనగాం తాలూకా చెరియాల సమితికి చెందిన అకునూరు గ్రామంలో గత మాసం 18 వ తేదీ రాత్రి తాండెం నారాయణ అనే వ్యవసాయ కార్మికుడు, తూమి తగాదాను పురస్కరించుకొని భూస్వాములచే పాశవికంగా హత్యచేయబడిన సంతర్భంలో హంతకులను అరెస్టుచేసి ఆ ప్రాంతములో శాంతి భద్రతలను రక్షించే విషయంలో పోలీసులు విఫలమయ్యారని చెర్యాల నియోజకవర్గ కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ బి. అబ్రహాం దర్యాప్తు అనంతరం నేడొక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.

ఈ దారుణ హత్యకు సంబంధించిన వివరాలు గతంలో ప్రకటించిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

ఈ హత్యకు అసలైన కారణాలను దర్యాప్తుచేయమని శ్రీ అబ్రహాం ఈ నెల 5 వ తేదీన ఆ గ్రామానికి వెళ్ళారు. ఆ సందర్భంలో శ్రీ అబ్రహాం శ్రీ నారాయణ భార్యను, కుటుంబ సభ్యులను కలుసుకొని తన ప్రగాఢ సంతాపాన్ని వారికి తెలియజేసి వారిని ఓదార్చారు.

శ్రీ అబ్రహాం తన దర్యాప్తు వివరాలు తన ఈ ప్రకటనలో ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు.

"అకునూరు గ్రామానికి, పోలీసు స్టేషను గల చెరియాల పట్టణానికి కేవలం 8 మైళ్ళ దూరం. ఈ 8 మైళ్ళదూరమూ సుగమమైన రోడ్డు వుంది అయినప్పటికీ పోలీసు అధికారులు తమకు హత్య రిపోర్టు అందిన తరువాత 24 గంటలు ఆలస్యంగా ఆ గ్రామానికి వచ్చారని శ్రీ అబ్రహాం తన ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

"సైకిల్ మీద వెళ్తే అరగంట పట్టే ఈ కొంచెం దూరం వెళ్ళడంలోనే పోలీసులు ఇంత తాత్సారాన్ని ప్రదర్శించిన పోలీసుల ప్రవర్తన క్షంతవ్యమేనా, ఇదేమాటకో ఈ మధ్య జరిగిన మూడు హత్యల విషయంలో కూడ పోలీసుల ప్రవర్తన ఇదే విధంగా వుండడము గమనించతగిన విషయం.

"దేశంలో జరుగుతున్న హత్యలు, హరిజనులపై ఎన్నోఎక్కువ సంఖ్యలో హత్యలు, దౌర్జన్యాలు జరగడం ప్రభుత్వమూ, ప్రజలు, ప్రజాప్రతినిధులూ కాంక్షించే దానికి గమనించతగ్గ విషయం. ఈ హత్యలకు, దౌర్జన్యాలకు అధికారములో వున్న కాంగ్రెస్ వారే బాధ్యులై వుండడం మరీ దారుణం.

"ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం మేల్కొని ఖూనీకోరులను అరెస్టు చేసి ప్రజా సహకారముతో రాష్ట్రవిషయమూ సేకరించి ఈ దారుణానికి కారకులైనవారికి కఠినశిక్ష పడేటట్లుగా చూడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

"నారాయణ అనుకూల గ్రామము నడిచి 67 సంవత్సరాలు హైదరాబాద్ సిద్ధిపేట పట్టణములలో నివసించి 1967 నవంబరు నెలలో దసరా సంవత్సరంలో అకునూరు గ్రామానికి తిరిగి వచ్చాడు. అప్పటి నుండి

(మిగతా 2 వ పేజీలో)

విజయవాడ భాస్కరరావుపేటలో అగ్నిప్రమాదం, అరుబయలులో తలదాచుకొంటున్న నిరాశ్రయులు

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 11

విజయవాడలో నేటి మధ్యాహ్నం 3½ గంటలకు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 110 ఫారన్‌హీట్ డిగ్రీలు.

నెల్లూరులో 200 మంది బీడీ కార్మికుల అరెస్టు

ఫ్యాక్టరీలు తిరిగి తెరవాలని ఆందోళన చేస్తున్న సందర్భంగా

నెల్లూరు, జూన్ 11

బీడీ ఫ్యాక్టరీలను తెరవాలని డిమాండ్‌చేస్తూ నిన్నటి రోజు ఇక్కడ ఆందోళన జరిపిన బీడీ, సిగార్ కార్మికులలో దాదాపు 200 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

అరెస్టయినవారిలో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఆర్. దేవదానం కూడా ఉన్నారు.

బీడీ చుట్టల ఫ్యాక్టరీల మూతను తక్షణం రద్దుచేయాలని నెల్లూరు బీడీ, చుట్టల వ్యాపారీల యజమానులు అంటున్నారు. ఫ్యాక్టరీలను తిరిగి తెరవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఆందోళన ఇంకా కొనసాగుతూనే ఉంది.

జోర్డాన్‌పై ఇజ్రాయిల్ కాల్పులు

అమ్మాన్, జూన్ 10

ఆలెంబీ బిడ్జికు ఉత్తరంగా రెండుమైళ్ల దూరంలో ఇజ్రాయిల్ సేనలు నేటిసాయంత్రం 6.15 నిముషాలకు మరల పరంగుంతో కాల్పులు ప్రారంభించాయని జోర్డాన్ సైనికాధికారి ఒకరు ప్రకటించారు.

అయితే జోర్డాన్ సేనలకు ఏమేరకు నష్టం జరగలేదని కూడ అనుమతి తెలియజేస్తుంది.

మెదక్, కరీంనగర్ జిల్లాలలో రైతు సత్యాగ్రహ సన్నాహాలు

అధిక శిస్తులను నిరసిస్తూ శాసనసభముందు సత్యాగ్రహానికై

హైదరాబాద్, జూన్ 11

అధికశిస్తులను వ్యతిరేకిస్తూ శాసనసభ ముందు ఈ నెల 27 నుండి జరపవలసిన రైతు సత్యాగ్రహంలో పాల్గొనేందుకు మెదక్ జిల్లా నుండి వెయ్యిమందిని, కరీంనగర్ జిల్లా నుండి 500 మందిని పంపాలని జిల్లా రైతుసంఘ సమావేశంలో నిర్ణయించబడింది.

మెదక్ జిల్లానుండి వివిధ తాలూకాల నుండి వెయ్యిమంది సత్యాగ్రహానికి వెళ్లేందుకు సిద్ధంగా వున్నారని నిన్న సంగారెడ్డిలో జరిగిన మెదక్‌జిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశంలో వివిధ తాలూకాల నుండి వచ్చిన రైతుసంఘ నాయకులు తెలియజేశారు.

ఈ కార్యవర్గ సమావేశానికి సంఘాధ్యక్షులు శ్రీ విఠల్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు హాజరైనారు.

ఇప్పటికే గ్రామాలలో ఈ విషయం ప్రచారం చేయబడింది. జిల్లాసంఘపు ఆదేశానుసారం అన్నివిధాలవారికి నోటీసులు ఇవ్వబడినవి. దరిదాపు 120 గ్రామాలనుండి సత్యాగ్రహానికి వస్తున్నారని తెలియజేస్తారు. జహీరాబాద్, సంగారెడ్డి, నరసాపురం, మెదక్, సిద్దిపేట తాలూకాలనుండి ముఖ్యులైన కార్యకర్తలు సత్యాగ్రహంలో పాల్గొనవలసినదని వివరించారు.

తమవారి రైతుల సందేహాలు అనిశ్చిత ధోరణ గురించి ఆందోళన చేయాలని సమావేశం తీర్మానించింది.

ప్రభుత్వం వెంటనే రైతుల వివిధ సందేహాలు గిట్టుబాటు ధరలను నిర్ణయించి ఈ ధరలు రైతులకు అందేటట్లు చూడాలని తీర్మానించింది.

అంతకుముందు గార్డ్ కెనెడీ ఘోర హత్యకు సంతాపం వెలిబుచ్చుతూ సమావేశం ఆరంభమైంది. తరువాత జిల్లా మహాసభ అనంతరం సంఘ కార్యకలాపాల నమీక్ష జరిగింది. తిరిగి వచ్చే సమావేశంలో 4500 మంది సభ్యులను కొత్తగా చేర్చుకోవాలని నిర్ణయించుకుంది. సంఘ నిధికొరకు వారికి ఇవ్వవలసిన సభ్యుల అక్కడికక్కడే 260 రూపాయలు వాగ్దానాలు చేసి కొంత చెల్లించారు.

జిల్లా కార్యాలయాన్ని సంగారెడ్డి లో పెట్టాలని నిర్ణయించడమైంది. గ్రామీణ కార్యాలయం కార్యదర్శిగా శ్రీ ఈశ్వర్‌ను కోరినారు. ఎన్నుకోబడినట్లు తెలిపింది.

తరువాత శ్రీ పిల్లలమర్రి రాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు ఇచ్చిన ఈ ప్రస్తుత పరిస్థితుల ప్రభుత్వం పట్ల రైతులను కృంగదీస్తున్న విధానాలను వివరించారు.

రైతులు తమపట్ల జరుగుతున్న దోపిడీని అరికట్టడానికి పోరాటానికి సిద్ధంగా వుండాలన్న

(మిగతా 2 వ పేజీలో)

సింగరేణి ప్రాంతంలో చిన్నపరిశ్రమలు

హైదరాబాదు, జూన్ 11

సింగరేణి బొగ్గు గనులలో లభ్యమయ్యే 8 కోట్లమూడు సులవిలువైనవల్లవిలోగ్గులను సద్వినియోగపరిచేందుకు నిమిత్తం కొత్త గూడెం చుట్టుపక్కల కొన్ని పరిశ్రమలను ప్రారంభించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పరిశ్రమలశాఖ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

ఇందులో 70 శాతం గుండ్రని బొగ్గు రైల్వేలకు వెంటనే సంపలకు తుండనీ అయితే మిగిలిన బొగ్గు మిగిలిపోతున్నదనీ అన్నారు.

మంచు అనుకొన్న ప్రకారం కొత్తగూడెం వద్ద దర్మల్ కర్మాగారాన్ని నిర్మించబడుతున్నట్లయితే ఈ సమస్య ఉత్పన్నం అయి ఉండేది కాదని అధికారి అన్నారు. అది ఎలా వచ్చిన మూలంగా సింగరేణి బొగ్గు బయటకు పంపడం మిగిలిన గనులతో పోటీకి తట్టుకోలేక పోతున్నదని అధికారి చెప్పారు.

తొత్తగూడెం గనులలో రిక్రియేషన్ మోటర్?

కొత్తగూడెం గనులలో బొగ్గు నిల్వలకు అడ్డంగా నష్టపాయకరమైనప్పటికీ రిక్రియేషన్ తప్పనిసరని అధికారి అన్నారు.

గ్రామీణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

రాష్ట్ర ముఖ్యమంత్రులు, పంచాయతీరాజ్ మంత్రుల సదస్సులో శ్రీ జగ్‌జీవన్‌రాం

న్యూఢిల్లీ జూన్ 11

గ్రామీణ అభివృద్ధి భవిష్యత్తు పథకానికి ప్రాధాన్యత నివ్వాలని నేడుఇక్కడజరిగినఒక సదస్సులో కేంద్రఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రామ్, రాష్ట్ర ముఖ్యమంత్రులు, పంచాయితీరాజ్ అభివృద్ధిశాఖ మంత్రులనుద్దేశిస్తూ ప్రసంగించారు.

రాజధానిలో ఏర్పాటైన సమావేశంలో 10 రాష్ట్రాల ముఖ్యమంత్రులు పంచాయతీ, అభివృద్ధిశాఖ మంత్రులు హాజరైనారు.

సదస్సుకు రాష్ట్ర గవర్నరు శ్రీ ఉజ్జల్ సింగ్ ప్రారంభోపన్యాసం చేశారు

1952 నుండి అమలులోనున్న జాతీయ అభివృద్ధి పథకం 1969 నుండి అమలుకు వచ్చిన పంచాయతీరాజ్ వ్యవస్థను సమీక్షిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ వీరిలో కొన్ని కొత్త మార్పులు తీసుకువచ్చే దశగ అన్నమైందని అన్నారు.

ప్రస్తుతం మారుతున్నదశ వ్యవసాయ వ్యవస్థ గ్రామీణ జీవితంలో ప్రధానాంశంగా ఉంది. వ్యవసాయం కొత్తపద్ధతులను పెంపొందిస్తుంది చిన్నరైతులు ఇందులో పాల్గొనేందుకు తమకు అవసరమైన పద్ధతులను అవలంబిస్తున్నారు. ఈ విధంగాసాంఘిక జీవితంలో వస్తున్న వ్యత్యాసాలవల్ల ధనిక మామిలేని కష్టజీవులమధ్య జరుగుతున్న ఘర్షణం ప్రధానం ఉత్పన్నులపై పడుతుందని ఆయన అన్నారు

ఈ దశలో సమాజికాన కేంద్రాలు, పంచాయితీ వ్యవస్థలు పెద్ద చిన్న రైతులు కొత్త పనాయ పద్ధతులపట్ల లాభం పొందే విధంగా సహకరించాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

శ్రీ అన్నామలై ప్రసంగం

గ్రామీణ ప్రజా ప్రాతిపదిక అవసరాలైన నిర్బంధ పాథమిక విద్య, ఆరోగ్యపరిక్షణ, త్రాగునీరు, పారిశుద్ధ్యం, పశుసంపద, పశుగ్రాసం, పశువైద్యం, పాడి పరిశ్రమ, పనిముట్లు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పరిశ్రమలు, సహకార సంఘాలు, గ్రామీణ పరిశ్రమలు, ఆరోగ్యం

దేశమంతటా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రదర్శనలు

అఖిల భారత సమాఖ్య పిలుపు: రాష్ట్ర ప్రభుత్వాల పగసాధింపు చర్యలకు నిరసనగా

శ్రీనగర్, జూన్ 11

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉద్యోగులపై అమలు జరుపుతున్న పగసాధింపు చర్యలకు నిరసనగా జూలై 10వతేదీన దేశవ్యాపితంగా ప్రదర్శనలు జరపాలని నిన్న యిక్కడ సమావేశమైన రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల అఖిల భారత సమాఖ్య కార్యవర్గం పిలుపు యిచ్చింది.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అరవింద ఘోష్ యీ నిర్ణయాన్ని పత్రికల వారికి ఎరుక పరుస్తూ, ముందుగా ఆయా రాష్ట్రాల ముఖ్య మంత్రులకు తుది హెచ్చరికలాంటిది యిచ్చి, ఉద్యోగులపై పగ సాధింపుచర్యలు విరమించవలసిందిగా కోరుతామని చెప్పారు.

జూలై పదవ తేదీన ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నా కూడా జరుగుతుందని ఆయన తెలియజేశారు.

జోర్డాన్‌కు అమెరికా సహాయం

అమ్మాన్, జూన్ 1

జోర్డానుకు 5 లక్షల డాలర్ల ఆత్యవసర సహాయాన్ని చేయడానికి అమెరికా అంగీకరించింది. జోర్డాన్ ఆర్థికమంత్రి హుసేన్ జయోసి నేడు ప్రకటించాడు.

ఈ ధనం అమెరికా బ్యాంకులలో జోర్డాను పేరున జమ చేయబడుతుందని. దానిని అమెరికా దేశపు వస్తువుల రూపేణా దానికి కావలసినప్పుడు మార్చుకోవచ్చునని తెలియజేశాడు.

జోర్డాన్ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ డా॥ ఖలీల్ సలీంకు ఈ ఒప్పందం పై సంతకం చేయడానికి అధికార మియబడింది.

సైగాన్‌లోని జపాన్ వ్యాపారులకు విజ్ఞప్తి

సైగాన్, జూన్ 11

సైగాన్‌లోరాకెటు కాల్పులు, పేలుళ్ళతో అట్టుడుకుతున్నయిన ఆ దేశాన్ని వదిలి వెంటనే రావలసిందిగా దక్షిణ వియత్నాంలోని జపాన్ జాతీయులందరినీ జపాన్ ప్రభుత్వం నేడు కోరింది.

దక్షిణ వియత్నాంలోని జపాన్ జాతీయులందరూ ప్రధానంగా వ్యాపారస్థులు.

టోక్యో బ్యాంక్‌లో పనిచేసే వియత్నాం ఉద్యోగుల నివాస క్వాంటర్లను నేడు వియత్నాం గవర్నమెంటు రాకెట్లు ధ్వంసం చేశాయి.

గాంధీ శత జయంతి తపాలా బిళ్ళలు

జెకోస్లావేకియాలో

న్యూఢిల్లీ, జూన్ 11

మహాత్మాగాంధీ శతజయంతిసందర్భంగా ఆయన జ్ఞాపకార్థం జెకోస్లావేకియా తపాలా బిళ్ళలను విడుదల చేస్తుందని నేడిక్కడ జెకోస్లావేకియా రాయబారి కార్యాలయం ప్రకటించింది.

ఈసందర్భంగా రేడియో కార్యక్రమాలు, ప్రముఖ నాయకుల, చరిత్ర కారుల ఉపన్యాసాలను వినిపిస్తారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతమొనర్చుటకు ఇప్పటికుండే జెక్ సాంస్కృతిక మంత్రి, భారతరాయబారి, యునెస్కోసలహాలను పొందుతున్నారు.

చికాగో హత్య కేసులో నీగ్రో యువకుని అరెస్టు

చికాగో, జూన్ 11

జోర్డానియన్ వర్తకుడు దారుణ కఠిన రంగాడు అతడిదుకాణంలోనే హత్యచేయబడిన ఘటనలో నిందితుడుగా ఒక నీగ్రో వ్యక్తిని అరెస్టు చేశారు. హత్య చేయబడిన వర్తకుని వేద అల్జర్ రయ్యాన్ వయస్సు 55 సంవత్సరాలు. అరెస్టు చేయబడిన నీగ్రోపేరు అలాన్ మైర్స్. వయస్సు 19 సంవత్సరాలు.

అనర్హతను ఇవ్వకుండా నీగ్రోలు పాత్ర వేశారని హతుడిన వర్తకుని కుటుంబీకులు పోలీసులకు చెప్పారు. రెండవ నీగ్రోకొరకు పోలీసులు గాలిస్తున్నారు.

శత్రుకుడు రయ్యాన్‌కు 9 మంది పిల్లలు. ఆయన 18 సంవత్సరాలక్రితం జోర్డాన్‌ను వదిలివచ్చాడు. 1958 లో అమెరికాకువచ్చి ముందుగా దక్షిణాఫ్రికాలో కొంతకాలం నివసించాడు.

ఆఫ్రికాలోని ఉపనదులను ప్రజలుగట్టిగా ఇద్దరికన్నగారని మాత్రం ఇవ్వడానికి నాగాలాండ్ అధ్యక్షుడు శ్రీ కిమీలో ప్రకటించాడు.

రాజధానిలో మతతత్వ వ్యతిరేక సదస్సు

సిటీ టీచర్స్ యూనియన్ హర్షం

హైదరాబాద్, జూన్ 10

పట్టణంలో మత తత్వ వ్యతిరేక సదస్సు జరపాలన్న రాజకీయ పక్షాల ఇతర లౌకిక శక్తుల నిర్ణయానికి హర్షం తెలియచేస్తూ పట్టణ టీచర్స్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ అమ్మోక్‌రామ్ ప్రకటించారు.

పట్టణ టీచర్స్ యూనియన్ కౌన్సిల్ తన 5 వ తేదీ సమావేశంలో మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు లౌకిక శక్తులతో కలవాలని నిర్ణయించుకుంది.

కాబట్టి మతతత్వ వ్యతిరేక సదస్సులో పాల్గొనేందుకు అన్ని టీచర్స్ యూనియన్లవారు తమ ప్రతినిధులను ఎన్నుకోవాల్సిందని ఆయన సలహా యిచ్చారు.

ఈ ఆర్థిక సంక్షోభ కాలంలో అభివృద్ధి నిరోధక శక్తుల దుష్ట సలహాలను ఓడించి, మత సామరస్యతకై జరిగే పోరాటంలో కార్మికవర్గం ముందు నిలుస్తుందని పట్టణ టీచర్స్ యూనియన్ నమ్ముతుందని ఆయన తెలిపారు.

భారత్ పై చైనా ఆరోపణలు

తమ గగనతలాన్ని అతిక్రమించారని

పెకింగ్, జూన్ 10

భారత వైమానికశాఖవిమానాలు వరుసగా 9 సార్యాలు చైనా గగనతలాన్ని అతిక్రమించాయని నవ చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

గూఢచారిదళాలు జరిపేందుకు ఆ విమానాలు టిబెట్‌లోని యాటుంగ్ ప్రాంతంలో అతిక్రమణ జరిపాయని ఆ వార్తాసంస్థ తెలిపింది.

భారతీయ విమానాలు జరిపిన దళాకు తీవ్రహెచ్చరికను తెలిపే అధికారం తనకు ఇవ్వబడిందని తెలిపింది.

మే 28, మే 31, జూన్ 1, 2, 4 తేదీలలో ఈ అతిక్రమణలు జరిగాయని తెలిపింది.

"భారతీయ అభివృద్ధి నిరోధకులు" తమం తటతాముగా అమెరికన్ సామ్రాజ్యవాదులు సోవియట్ రివిజనిస్టుల చేతుల్లో కీలుబొమ్మలా తున్నారని నిందించింది.

సర్దార్ తండ్రి ఒప్పుకోలు?

కెనెడీని తన కుమారుడు హత్యచేసినట్లు

జెరూసలెం, జూన్ 10

రాష్ట్ర కెనెడీపై ధాడి పూర్తిగా తన కుమారుడు దొరవలోని జరిగి పుంటుందన్న విశ్వాసం తనకున్నదని కెనెడీ హత్య చేసిన సర్దార్ తండ్రి బిషారా సర్దార్ చెప్పాడు.

జరిగిన దానికి కెనెడీనిందించాల్సినదేనని, అతని హత్యకు దారితీసింది, అతని నాలుకే నన్నాడు. కెనెడీ ఆరబ్‌లను నిందించారని బిషారా సర్దార్ చెప్పాడు.

మీ మనసులను ఎవరైనా మార్చారా అన్న ప్రశ్నకు జవాబిస్తూ అరబ్ మిత్రులెవరు ఇటీవల అమెరికా నుండి వచ్చిన విషయాల నన్నింటినీ మీకు వివరించారన్నాడు.

మతకల్లోలాలకు కాంగ్రెసే కారణం

జనసంఘ్ నాయకుల ప్రకటన

హైదరాబాదు, జూన్ 11

ఇటీవల రాజధానిలో జరిగిన మతకల్లోలకు పూర్తి కారణం కాంగ్రెస్‌దేనని మోపుతూ జనసంఘ నాయకులు శ్రీయుతులు డి. సూర్యప్రకాశ్‌రెడ్డి, (రాష్ట్ర జనసంఘ్ అధ్యక్షులు) వి. రామారావు (రాష్ట్ర శాసనసభ్యులు జనసంఘ నాయకులు) ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు.

కల్లోలానికి కారణమైన రాజేశ్వర్ భౌతిక దేహం ఊరేగింపులో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు జి. వెంకటస్వామి (ఎం. పి.) టి. అంజయ్య(ఎం.ఎల్.ఏ) ఎస్. యాదగిరి (కార్పొరేషన్) ఉండగా వారిని ఎందుకు అరెస్టు చేయటం జరగలేదని జనసంఘ నాయకులు ప్రశ్నించారు.

ఈ కల్లోలాలపైనా, పోలీసుల వివక్షత పైనా, దౌర్జన్యాలపైనా తగు న్యాయవిచారణ జరపాలని హామీ డిమాండ్ చేశారు.

రూర్కీకి సమీపంలో ఒకయాత్రికుల బస్సుకు ఈ నెల 9 వ తేదీన సంభవించిన ప్రమాదంలో 8 మంది మరణించారు.

నాగపూర్‌లో ఇరువర్గాల మధ్య తీవ్ర కలహాలు

పోలీసు కాల్పుల్లో ముగ్గురి మరణం 300 యిళ్లు దగ్ధం

నాగపూర్, జూన్ 11

నిన్న రాత్రి నాగపూర్‌లో సంభవించిన అల్లర్లలో కత్తిపోట్లవల్లముగ్గురుమరణించారు. 300 ఇళ్ళు అగ్నికి ఆహుతి పోయాయి.

నిన్న అర్ధరాత్రి వరకు కూడ పత్రికా ప్రతినిధులు దళం అగ్నిజ్వాలలు దీపుల్లోకి వ్యాపిస్తున్న కారణంగా పోలీసులు అనుమతించని కారణంగా ఆ ప్రాంతానికి వెళ్లలేక పోయారు.

స్థానిక పత్రిక ఒకటి ఈ విషయాన్ని ప్రకటిస్తూ పోలీసులు అనేకరౌండ్లు కాల్పులు జరిపారని ప్రకటించింది. ముందు ప్రకటించినట్లుగా ఈ కాల్పులలో మరణించింది ఇద్దరు కాదని, ముగ్గురని ఎస్.పి. ప్రకటించింది.

పోలీసులు ఈ సందర్భంలో ఇరువురిని అరెస్టు చేశారు.

మళ్లీ ఉత్పన్నమైన దారీ అయ్యేపరకు ఈ అల్లర్లు జరిగిన ప్రాంతాలలో 144 వ సెక్షను విధించబడింది.

నాగపూర్‌కు సైన్యాలతరలింపు

ఈ కల్లోలాలను అణచివేసేందుకు సైన్యాలను రప్పించారు.

మళయాళ విజ్ఞాన సర్వస్వం సంపాదకుని మృతి

తిరువనంతపురం, జూన్ 11

మళయాళ విజ్ఞాన సర్వస్వం ప్రధాన సంపాదకులు, ప్రముఖ రచయిత్రి విద్వాంసుడు అయిన శ్రీ ఎస్. గోపాలపిళ్ళ తన 64 వ ఏట నిన్న కొట్టాయంలో యిక్కడ మృతి చెందారు.

ఆకునూరు హత్య కేసు

(1 వ పేజీ తరువాయి)

రోజూ కూలి పని, దాపుడు తవ్వడం దొంకలు పూడ్చడం మొదలైన పనులుచేసుకుంటూ జీవిస్తున్నారు.

"తన గ్రామము విడిచి వెళ్ళేటప్పుడు తన పేర వున్న ఈనాం పట్టా బూదాజీ భూమి 1.31 గుంటలు గలది స్థానిక గీత కార్మికుడు తుంగ వీరయ్య వద్ద కొనదలచి వెళ్ళినట్లు కొందరు విక్రయించారని కొందరు తెలియ తున్నారు.

"గ్రామంలో కాంగ్రెస్ పార్టీయే వున్నది. దీనిలో రెండు గ్రూపులున్నాయి. సర్పంచ్. నరసింహారెడ్డి అబ్రిక్షయ్య అను ఇద్దరు వ్యక్తులు నాయకులు విడిదిలో నరసింహారెడ్డి బూస్వామి, పెద్దంచారు, క్రిష్ణయ్య మద్దతుదారుకి చెందిన రైతు కుటుంబీకులు. ఈ రెండు గ్రూపులు చాలా కాలంనుండి ఘర్షణలు ఎడబాటు పుడుతుండేవి అనేక కేసులు వీరిపై పెట్టబడినవి.

"ఈ నారాయణ గ్రామము విడిచినప్పటి నుండి తుంగ వీరయ్య తన భూమిని దొంగ పట్టా చేయించుకొని కాజేసాడని, తన భూమి తనకు తిరిగి ఇప్పించ వలసిందిగా అబ్రిక్షయ్యను కోరాడు. భూమి క్రయంచి తిరిగి అడగడము మంచిదికాదని హెచ్చరించే దబ్బాంతో ఇప్పిస్తానని శ్రీ క్రిష్ణయ్య తెలిపాడు. నేను విక్రయించలేదని నారాయణ, క్రిష్ణయ్య మాటను నిరాకరించి నారాయణ కృష్ణయ్యను వదకు శ్రీ నరసింహారెడ్డి (సర్పంచ్) ఆశ్రయం కోరినాడు. గ్రూపు తగాదాలు ఆవరంగా తీసుకొని నారాయణను సహాయం చేయడానికి సర్పంచి అంగీకరించి తనసుపుత్రిగా చెలామణీ చేయించి, పొలినసుపుచెప్పి పోషిం దగం జరిగింపని ఈ మధ్య మే నెలలో తుంగ వీరయ్య, నారాయణభూమిలని చెప్పేవారిలో భూమి చదును చేయడము, దానిని నారాయణ చెడగొట్టినాడని పోలీసుస్టేషనుకు ఫిర్యాదు నందకము. తరువాత నారాయణను నరసింహారెడ్డి విడిపించడము, మే 18 శుక్రవారం నారాయణ ఇంటికి రావడము, తాను చేయని నేరాన్ని మోపి పోలీసులకు రప్పించారని క్రిష్ణయ్యను అతని ముఠాను, నారాయణ బూసుకు తిట్టడము జరిగింది.

దీనిపై మే 18 న రాత్రి 10 గంటల సమయంలో తుంగ వీరయ్య కు మాదు రామస్వామి (ఉపాధ్యాయుడు) నాయకత్వాన దాదాపు 80 మంది హరిజనవాడకు వెళ్ళి వెంకయ్య ఇంటిలో దాక్కొనివున్న నారాయణను పట్టుకొని రెక్కలు విరిచికట్టి అబ్రిక్షయ్య పాత ఇంటికి తీసుకొనివెళ్ళి, హింసించి, పూసకు ఉత్తరం వైపు రెండు మైళ్ళ దూరం తీసుకువెళ్ళి నడిదారిలో గొడ్డళ్ళతో కుడి మోకాలు వరకు, కుడి చెయ్యి పూర్తిగా శరీరం నుండి వేరుచేసి, శవానికి దూరంగా వేశారు. శరీరంపై అనేకగాయాలు చేసి, కనిపెట్టి చిత్ర హింసలపాలుచేసి, చంపివేశారు.

"ముందు తన ఇంటినుండి తీసుకువెళ్ళి, క్రిష్ణయ్య ఇంట్లో ఈ దారుణ సంఘటనలు జరిపించి, అక్కడి నుండి ఊరు బయటకు తీసుకువెళ్తున్నంతవరకు తాను చూశానని శ్రీ వెంకయ్య తెలుపుకున్నాడు.

కాని తను చూసింది పూర్తిగాను, వ్యక్తులను గుర్తుపట్టలేదు. కొంత వెంకయ్య అబద్ధ మాడుతున్నట్లు నాకు అనుమానం వేస్తున్నది.

"మే 19 మధ్యాహ్నం నారాయణను హత్య చేసినట్లు గ్రామస్తులే తెలుసుకొని గ్రామ వట్వారీచేత పోలీసు స్టేషనుకు రిపోర్టు చేసినాడు. ఈ దారుణహత్యా వార్త విన్న పోలీసులు మే 20 సాయంత్రం 7, 8 గంటలమధ్య గ్రామముచేరి శవ పరీక్షకు లైట్లు తీసుకొని వెళ్ళారు. ఈ మధ్య కాలంలో హంతకులు వరారీ అయినారు. సాక్షులను బెదిరించి తనకు అనుకూలంగా తయారు చేసుకున్నట్లు తెలుస్తున్నది. పోలీసుల దాన్యంలేక సరి అయిన సాక్ష్యము లభించడము లేదు.

"అబ్రిక్షయ్యమాట నరసింహారెడ్డి (సర్పంచ్) పైనున్న కక్షతో ఆయన కు అనుచరుడుగా వ్యవహరిస్తున్ననారాయణను హత్య చేసినట్లు తెలుస్తున్నది.

జనసంఘ్ నాయకుల విడుదల

హైదరాబాద్, జూన్ 11

నగరంలోని మతకల్లోలాల సందర్భంగా అరెస్టయిన జనసంఘ నాయకులు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ (రాష్ట్ర జనసంఘ అధ్యక్షులు) శ్రీ వి. రామారావు (శాసనసభ్యులు) శ్రీ గోపాలాచారి లు హుర్ లను బెయిల్‌పై విడుదల చేయవలసిందిగా నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోని డివిజన్ బెంచి ఉత్తర్వు లిచ్చింది.

కాగా, వారి తరపున దాఖలు చేయబడిన హేబియస్ కార్పస్ పిటిషన్‌ను కోర్టు త్రోసి పుచ్చింది.

యిక్కడికి వచ్చారు.

నాగా తెగుగుబాటుదారుల వద్ద లభించిన చైనా ఆయుధాలదృష్ట్యా నాగాలాండ్‌లో యుద్ధం అంతమయ్యే అవకాశం లేదని ఇక్కడి అధికారవర్గాల వారు అభిప్రాయపడ్డారు.

నిష్కర్షత ఒప్పందాన్ని కొనసాగిస్తామని భారత ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. ఇదే అభిప్రాయాన్ని అజ్ఞాత నాగాలు భారత ప్రభుత్వానికి, నాగా శాంతి సంఘానికి తెలిపారు.

రాష్ట్రంలో శాంతిని పరిరక్షించాలని ప్రజలు కోరుతూ ఈ నెలలో ఇటీవల కోహిమా పట్టణంలో జరిగిన ఒక బహిరంగ సభలో అజ్ఞాత నాగా నాయకుడు ప్రసంగించాడు.

నేడు కొత్తగా ఇంతవరకు ఏ నిర్దిష్టమైన చర్యలు జరగలేదు. దట్టమైన అడవులలో దాగివున్న సాయుధులైన నాగాలను వట్టి పేలేయడం శ్రమతో దళాలు దాడులు జరుపుతున్నాయి.

పారిస్‌లో తిరిగి ఘర్షణల ప్రజ్వలన

పోలీసులకు, విద్యార్థులకు బాహాబాహీ పోరాటం: సమ్మెలు కొనసాగుతున్నస్థితి

పారిస్, జూన్ 10

పారిస్‌లో తిరిగి నేటి రాత్రి ఘర్షణలు, వీధి పోరాటాలు ప్రజ్వరిల్లాయి విద్యార్థి ప్రదర్శకులపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. విద్యార్థులు బారికేడ్‌లను నిర్మించారు. అనేక చోట్ల సమ్మెలు కొనసాగుతూనే వున్నవి ఉద్రిక్తత సడలలేదు. రేడియో టెలివిజన్ కేంద్రాల్లో నైతం సమ్మె కొనసాగుతున్నది.

ఒక యువక విద్యార్థి పోలీసుల నుండి పారిపోయివస్తుండగా అతనిని నీట ముంచి వేశారన్న వార్త తెలియగానే, "నా మా స్నేహితుని వధించారు" "దీనోత్ పాంతయిను" అని నినాదాలిస్తూ విద్యార్థులు నిరసన ప్రదర్శన జరిపారు.

ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన పోలీసులు విద్యార్థులపైకి దూసారు. తత్ఫలితంగా పోలీసులకు విద్యార్థులకు మధ్య ఘర్షణలు ప్రజ్వలాయి.

విశ్వవిద్యాలయంనుండి విద్యార్థులు వీధులలోకి రావడానికి మధ్యగల ఎంట్రెన్స్ వద్ద పోలీసులు కాపలా వున్నారు.

ఒక సమావేశంపై పోలీసులు దాడి జరపడంతో యువక విద్యార్థి సైన్‌నదిలోకి దుమికినట్లు దేశీయాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

విద్యార్థులు ఒక పోలీసు కారును నిప్పంటించారు, పుట్‌పాత్‌లను త్రవ్వివేశారు.

పారిస్‌లోని లాటిన్ క్వార్టర్‌లో విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగించారు. డీ పాంతెన్ పోలీసు స్టేషన్ వద్ద విద్యార్థులు పోలీసులపై రాళ్లు రువ్వారు.

విద్యార్థులు సైకిళ్‌గొలుసులు, కొయ్యలు, ఇనుప కడ్డీలతో తలపడ్డారు. ఇటీవలే ఏర్పడిన ఎన్నికల బోర్డులను తీసుకొచ్చి వీధుల్లో అడ్డంగా ఎడేశారు.

ఎన్నికల ప్రచారం అధికారికంగా నేటి ఉదయం ప్రారంభమైంది. వివిధ ఫ్యాక్టరీల వద్ద ఘర్షణలు జరిగాయి, పారిస్ వెలుపల ప్రాంతంలోగల రాల్ట్ కర్మాగారంవద్ద కూడా పరిస్థితి ఉద్రిక్తమునే వుంది, సమ్మె దారులను బలవరుస్తున్న విద్యార్థులు అనేక మందిని పోలీసులు నిర్బంధించారు.

ఫ్లిన్స్ పరిశ్రమలో పనిలో చేరడానికి వచ్చిన మూడువేలమంది కార్మికులు తిరిగి ఇళ్లకు వెళ్లిపోయారు, ఇదివిధమైన ఘటనలు మరికొన్నిచోట్ల కూడా జరిగాయి.

మోబాడు పరిశ్రమ, లోహ పరిశ్రమల్లో సమ్మె నివారణకు జరుగుతున్న సంప్రదింపుల్లో నేడు ప్రతిష్టంభన ఏర్పడింది.

ఉద్యోగస్తులు సుండి. కార్మికుల నుండి వచ్చిన రెండు ప్రతినిధివర్గాలను సామాజిక వ్యవహారాలమంత్రిమోర్ సకలుసు కున్నారు.

నౌకా ఉద్యోగులు, రేవు కార్మికులు, ప్రయుత్వ యాజమాన్యంలోని రేడియో, టెలివిజన్ యంత్రాంగంలో మొత్తంగా సమ్మె జరుగుతున్నది. పౌర విమానయాన పరిశ్రమలో సంప్రదింపులు కొనసాగుతున్నవి.

నలుగురు భారతీయులకు పట్టాలు

తాష్కెంట్ వ్యవసాయ శాస్త్ర సంస్థలో

తాష్కెంట్, జూన్ 10

తాష్కెంట్ వ్యవసాయ శాస్త్ర సంస్థలో అవిరుద్ధ ప్రసాద్ జైస్వాల్ అనే ఒక యువక భారతీయ నివాసుడు మాస్టర్ డిగ్రీకి తాను సమర్పించిన సిద్ధాంత వ్యాసాన్ని సమర్థించుకున్నాడు.

ఆ సంస్థలో ఆయన పోస్ట్ గ్రాడ్యుయేటు విద్యార్థిగా వున్నాడు. నేలద్వారా మొక్కలలో రసాయనిక ఎరువులను ప్రవేశపెట్టే విషయంలో ఫెరోర్ ఉప్పునీళ్ళు చేసే ఎరి శోధనవల్ల ఈయన ఎక్కువ ఆసక్తి చూపాడు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం

(1 వ పేజీ తరువాయి)

దేశాలు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశాయి

ఈ ఒప్పందానికి పంచ దేశాలన్నీ కట్టుబడి, సంతకాలు చేయాలనీ, అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించాలనీ యీ కమిటీ ప్రసంగ దేశాలన్నింటికి విజ్ఞప్తిగావించింది.

ఓటింగ్ తీరు

అణుశస్త్ర విజ్ఞానం గణనీయంగా పెంపొందించుకుని వున్నవారే అణ్వస్త్రాలు తయారీకి పిముఖత చూపుతున్న అర్జెంటైనా, బ్రాజిల్, ఇండియా లాంటి దేశాలు ఓటింగ్‌లో పాల్గొనకుండా వుండిపోయాయి. దక్షిణ ఆఫ్రికా, స్వీడన్ లాంటి అణువిజ్ఞాన శాస్త్రం బాగా పెంపొందించుకున్న దేశాలు తీర్మానానికి అయితే ఓటు చేశాయి కాని చర్చ సందర్భంలో కొన్ని అనుమానాలు వ్యక్తం చేశాయి.

దక్షిణాఫ్రికా ప్రతినిధి ఈ ఒప్పందం లోని కొన్ని నిబంధనలను వివరణలు కావాలని కోరారు.

ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్, దక్షిణ ఆఫ్రికా, పాకిస్తాన్ ప్రతినిధులు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేసినా, ఒప్పందంమీద సంతకం చేయడం చేయక పోవడం అతరువాత తేల్చుకుంటామని చెప్పారు.

మధ్యప్రదేశ్

ఎస్.ఎస్.పి. శాఖకు జాతీయ కార్యవర్గ ఆదేశం

హరిద్వార్, జూన్ 10

భూమిపన్నును రద్దుచేస్తూ జూన్ 15 అర్ధరాత్రి ప్రకటించిన తరువాత మధ్యప్రదేశ్ మంత్రి వర్గంలో చేరవలసిందిగా రాష్ట్ర ఎస్.ఎస్.పి. శాఖను జాతీయ కార్యవర్గం నేడు ఆదేశించింది.

నెలకూడా ఇక్కడ సాగిన జాతీయకార్యవర్గ సమావేశం, రాష్ట్రంలోగల కాంగ్రెసేతర ప్రభుత్వం అభివృద్ధికర పథంలో పయనించేందుకు తమ పార్టీ సహకరించాలని తీర్మానించింది.

కచ్ సత్యాగ్రహంలో పాల్గొనే నిమిత్తం మధ్య ప్రదేశ్ మంత్రివర్గంలోని ఇరవై ఎస్.ఎస్.పి మంత్రులు రాజీనామా చేశారు. అలాగే ముఖ్యమంత్రి శ్రీ జి. ఎస్. సింగ్ తన రాజీనామాలను ఆమోదించలేదు.

దక్షిణ వీధి రామిలో జూన్-సెప్టెంబరు నెలలో మామూలు వర్షాలు పడతాయి. వాయవ్య భారత్ సమీపంగా వరాలు పడుతాయి.

జోసెఫ్ ఆత్మహత్యాయత్నం

జర్మనీ విద్యార్థి నాయకునిపై కాల్పులు జరిపిన వ్యక్తి

బెర్లిన్, జూన్ 10

జర్మన్ విద్యార్థి నాయకుడు రూడీ డట్‌చ్కేపై దాడిచేశాడన్న నేరంపై నిర్బంధించిన జోసెఫ్‌బాచ్‌మాన్ నిన్న జైలు ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్నట్లు ఎస్సెన్ బెర్లిన్ న్యాయాధికారుడు చెప్పాడు.

తన రేడియో నుండి తీసుకున్న విద్యుత్ తీగను మెడకు కట్టుకొని ప్రేలాడుకుంటూ వైద్యశిక్షణ తీసుకోవడం చూశాడు. అప్పటికే అతను స్పృహ కోల్పోయాడు. తరువాత కోలుకున్నాడు.

ఏప్రిల్ 11 న విద్యార్థి నాయకుడు రూడీపై మూడు తుపాకిగుండ్లు కాల్చాడని, అతన్ని రెచ్చిపోయేలా చేసినప్పుడు జరిగిన ఘర్షణలో అతను కాల్చబడ్డాడు జోసెఫ్ ఏ ఆరోపణపుంది. రూడీ కమ్యూనిస్టు గనుక అతన్ని తంపాలనుకున్నానని, అప్పుడు చెప్పాడు. మళ్లీ గురువారంలో ప్రమాదవశాత్తు కాల్పులుజరిగినట్లు వాదించాడు.

బొగ్గుఆధారంగా రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ

ఎరువుల కార్పొరేషన్‌కు కేంద్ర ప్రభుత్వం సూచన

బొగ్గు ప్రాతిపదికపై కనీసం రెండు ఎరువుల ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలిందిగా భారత ఎరువుల కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఆదేశించినట్లు రూఢిగా తెలుస్తున్నది.

ఇందులో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లోని రామగుండంలోను రెండవది మధ్యప్రదేశ్‌లోని కోర్బాలో ఏర్పాటుచేయాలనూహించడం జరిగింది.

కోర్బా ఎరువుల ఫ్యాక్టరీ కన్నా రామగుండం ఫ్యాక్టరీకి అధిక ప్రాధాన్యం లభించే సూచనలు కానవస్తున్నాయి. సరియైన నిధి సమకూరుతూ లేనట్లయితే ప్రైవేటు రంగం నుండి ఈ ప్రాజెక్టును తీసుకోవచ్చు.

ప్రాథమికాంశాలను ఆలోచిస్తే 1975.76 వరకు 47 లక్షల టన్నుల రసాయనిక ఎరువుల లక్ష్యాన్ని సాధించడం మనకు అనుకొన్నంత కష్టసాధ్యంకాదు. నాలుగవ పంచవర్ష ప్రణాళికలో 24 లక్షల టన్నుల ఎరువుల ఉత్పత్తి చేయాలన్న లక్ష్యం నమ్మకంగా విజయవంతమౌతుంది.

విదేశాల నుండి దిగుమతిచేసుకునే నాఫ్తా ప్రాతిపదికపై గుజరాత్‌లో తాజా ఏర్పాటు చేయవలసివున్న పెద్ద ఎరువుల ప్రాజెక్టుపై కూడా దీని ప్రభావంపడవచ్చు. ఈ ప్రాజెక్టును కూడా తీసుకునేందుకు ప్రణాళికా సంఘం త్వరలోనే తన నిర్ణయాలు వెలువరించవచ్చునని తెలియవస్తున్నది.

ఎరువుల ఉత్పత్తి లక్ష్యం

వర్తమాన సంవత్సరంలో ఈ ఎరువుల ఉత్పత్తి 8.94 లక్షల టన్నులు ఉంటుంది. 1969.70 లో 5.76 లక్షల టన్నులు 1970.71 లో 6.94 లక్షల టన్నులుగాను ఉత్పత్తి జరుగుతుంది. ఈ విధంగా మొత్తం ఉత్పత్తి 21.6 లక్షల టన్నులకు చేరుతుంటుంది.

కాండ్లా ప్రాజెక్టు (అమెరికా సహకారం) దరమ్‌సే మూర్జీ ప్రాజెక్టులు (రష్యన్ సాంకేతిక సహకారం) నిర్మాణం పరిశీలనలో వున్నాయి. ట్రాంబే ప్రాజెక్టుల విస్తరణ నిర్మాణం చాలాయి, హల్దియాలో ప్రారంభమైంది. పోలెండ్ సహకారంతో పెద్ద ఎరువుల ప్రాజెక్టును ఏర్పాటుచేసే విషయంపై త్వరలో చర్చలు ప్రారంభం కానున్నాయి.

మంగుళూరులో అమెరికా పారిశ్రామిక వేత్త భాగస్వామ్యంతో మైసూరు ప్రభుత్వం ఏర్పాటు చేయవలసివున్న పథకం వివరమైంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా జపాన్ సహకారంతో అక్కడ ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటు అయే సూచనలున్నాయి.

శ్రీ అశోక మెహతా ఆశాభావం

1975-76 వరకు 50 లక్షల టన్నుల ఎరువులనుత్పత్తిచేసే స్థోమతను మనదేశం సంపాదించాలనేదే ఎరువుల పథకం లక్ష్యమని కేంద్ర మంత్రి శ్రీ అశోక్ మెహతా అన్నారు.

ఎరువుల ఉత్పత్తికి అవసరమయ్యే దేశవాళీ వనరులను పరిమితంగా ఉత్పత్తిచేసే ఆశ్చర్యంగా ఉన్న విదేశీ సాయంపై ఆధారపడకుండా ఉండాలనేదే ఎరువుల ప్రణాళిక ప్రధాన లక్ష్యమని "పట్రైట్ ఆఫ్ న్యూస్‌లో" ఆయన రాశారు.

(పే ట్రియట్ సౌజన్యంతో)

ఉత్తరవియత్నాంపై అమెరికా బాంబు దాడుల ఉధృతి

హనోయ్, జూన్ 10

బాంబుదాడులను పరిమితంచేస్తూ అధ్యక్షుడు జాన్సన్ ప్రకటించిన దరిమిలా తమ భూభాగంలోని దక్షిణ భాగంపై అమెరికా బాంబుదాడులను ఉధృతం చేసిందని ఉత్తర వియత్నాం నేడు ఖండించింది.

"అమెరికన్ సామ్రాజ్యవాదుల యుద్ధ నేరాల దర్యాప్తు కమిషన్" ఉపాధ్యక్షుడు, ఉత్తర వియత్నాం ఉన్నత న్యాయస్థానమైన "పీపుల్స్ సుప్రీంకోర్టు" అధ్యక్షుడు దస్ పాంవాన్ బాచ్ పత్రికాగోష్ఠిలో ఈ విషయాన్ని ప్రకటించాడు.

మార్చి 31 నుండి బాంబుదాడులు జరిగే ప్రాంతంపై ఆంక్షలు విధించినప్పటికీ అమెరికా తమ దాడులసంఖ్యను అధికంచేసింది. ఆయుధాలను ఉపయోగించడాన్ని ఉధృతం చేసింది. ప్రాణ నష్టం, ఆస్తి ధ్వంసంచేసే యుద్ధ పద్ధతులను అనుసరిస్తున్నది. పౌరవికమైన దారుణ కృత్యాలకు ఒడిగట్టుకున్నది. దాడుల లక్ష్యాలను అధికం చేసి, ప్రధానంగా జనావాస ప్రాంతాలను లక్ష్యంగా పెట్టి దున్నది నని ఆయన నిందించాడు.

వియత్నాం ప్రజల పోరాట హక్కు

హాంగ్‌కాంగ్, జూన్ 10

తమ స్వాతంత్ర్య యుద్ధకాలంలో అమెరికాలోని ఏ ప్రాంతంలోని ఇంగ్లీషు వారిపై అయినాసరే పోరాడేహక్కు అమెరికన్‌లకు ఉన్నట్లుగానే - వియత్నాంలోని ఏ ప్రాంతంలోని అమెరికన్‌లకువ్యతిరేకంగానైనాపోరాడే హక్కు వియత్నాం ప్రజలకు వుంది.

ఉత్తర వియత్నాం అధికార పత్రిక నాన్‌దాన్‌లో నేడుప్రచురించిన వ్యాసంలో ఉత్తర వియత్నాం రచయిత వైదిలాంగ్ స్పష్టీకరించాడు.

అమెరికా స్వాతంత్ర్యోద్యమం గురించి చెప్పడం వియత్నాం యుద్ధం గురించ

విశాలాంధ్ర

1968, జూన్ 12 బుధవారం

ప్రధాని ఇందిరాగాంధి ఇప్పుడేమంటారు?

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మలేషియా, సింగపూర్‌లలో ఇటీవల ప్రధాని ఇందిరాగాంధి పర్యటించి వచ్చారు. ఈ ప్రాంతం నుండి 1971 లో బ్రిటన్ నిష్క్రమించినప్పటికీ, అక్కడ అధికార శూన్యత ఏర్పడుతుందనే వాదనతో భారత్ ఏకీభవించదని సైనిక సంధులకు, కూటాలకు భారత్ వ్యతిరేకమని, ప్రతి దేశమూ ఆర్థికంగా బలపడటంద్వారానే ఆత్మరక్షణ ప్రయత్నాలు చేసుకోవాలని, ప్రతిదేశంలోనూ ఇందిరాగాంధి ప్రసంగాలు చేశారు.

ఇపుడు జరుగుతున్న దేమిటి?

ఆస్ట్రేలియా ప్రధాని గార్టన్ ఇందిరాగాంధితో చర్చలు జరిపిన వెంటనే హడావిడిగా అమెరికా పరుగెత్తాడు. 1971 తర్వాత హిందూమహాసముద్ర ప్రాంతంలో బ్రిటన్ అమెరికాలు వివిధ దీవులలో సైనిక స్థావరాలు నిర్మించే ప్రతిపాదనను బలపరిచాడు.

ఇప్పుడు కౌలాలంపూర్‌లో ఒకసభజరుగుతున్నది. ఆస్ట్రేలియా న్యూజిలాండ్, మలేషియా, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు బ్రిటిష్ ప్రభుత్వ రక్షణమంత్రి ఈ సమావేశానికి హాజరౌతున్నారు. 1971 తర్వాతకూడా తమ ప్రాంత రక్షణపట్ల బ్రిటన్‌కు శ్రద్ధాసక్తులున్నాయంటూ బ్రిటిష్ రక్షణమంత్రి ప్రకటించారు.

ఈ చర్చలను చూస్తే ఒకటి స్పష్టమౌతుంది.

మలేషియాలో ప్రస్తుతం 48 వేల పైచిలుకు పాశ్చాత్య రాజ్యాల సేనలు, అత్యాధునిక పరికరాలతోసహా తిష్టవేసివున్నాయి. వీటిని నిర్వహించటం ఆర్థికంగా భారమౌతున్నందున ఆబరువు తగ్గించుకోవాలని బ్రిటన్ ప్రయత్నిస్తున్నది. మరొకవైపున, ఆ సైనికస్థావరాలన్నింటినీ ఏదోరూపంలో మలేషియావంటి సామ్రాజ్యవాద అనుకూల ప్రభుత్వాల పరం చేయాలని యత్నిస్తున్నది. దీంతోపాటు, అమెరికాతో కలిసి హిందూ మహా సముద్ర దీవులలో మిసిలీలు కలిగిన సైనిక స్థావరాలను ఏర్పరచుకోవాలని ప్రయత్నిస్తున్నది.

సింహళ సైన్యాలకు అమెరికా శిక్షణ ఇస్తానంటూ ప్రకటించగా ఆ ప్రతిపాదనను సింహళ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మరొక వార్త కూడా వెలువడ్డది.

వీటన్నింటిని గమనించినవారికి హిందూ మహాసముద్రంలో వేర్వేరు రూపాలలో సైనిక స్థావరాలకై బ్రిటన్, అమెరికాలు ప్రయత్నిస్తున్నాయనీ, మలేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సింహళ ప్రభుత్వాలు ఈ యత్నాలకు ఏదోరూపంలో తోడ్పడుతున్నాయని స్పష్టమౌతుంది.

భారత ప్రధాని ఇపుడు ఈ విషయంమై తన వైఖరి స్పష్టం చేయవలసి ఉంది. ఆగ్నేయాసియాలో సైనిక స్థావరాల నిర్మాణానికి భారత్ వ్యతిరేకమని సాధారణ రూపంలో ప్రకటించటంకాక, బ్రిటన్ ఆస్ట్రేలియా తదితరదేశాల కుట్రలను నిర్ద్వంద్వంగా ఖండించవలసి వుంది.

అలాకాక, భారత ప్రభుత్వం మౌనం వహించినట్లయితే, సైనిక స్థావరాలను భారత ప్రభుత్వం పైకి వ్యతిరేకిస్తూనే, పరోక్షంగా బలపరుస్తున్నదా అనే భావం దృఢపడి తీరుతుంది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కేంద్రంతో సమంగా డి.ఎ

ఉద్యోగులు తిరిగి ఆందోళనకు దిగనక్కరలేకుండానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి న్యాయంగా ఇవ్వవలసిన అధికధరల అలవెన్సును మంజూరుచేయడం హర్షించదగిన విషయం. ఉద్యోగుల దీర్ఘ కాల ఆందోళనకు యిది విజయం.

జీవన వ్యయసూచి పెరుగుదల కనుగుణ్యంగా అధికధరల అలవెన్సు పెంచాలన్న సూత్రాన్ని కేంద్రప్రభుత్వం తన ఉద్యోగులకు అమలుజరుపుతున్నప్పుడు అదే సూత్రాన్ని తమకు కూడా అన్వయించ జేయాలని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు కోరడం పూర్తిగా న్యాయం కాని ఎంతో కాలం ఆందోళన చేసినమీదట కాని రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు అంగీకరించలేదు. అంగీకరించిన తదుపరి కూడా అమలుజేయడంలో ఎప్పటికప్పుడే తాత్సారం చేస్తూ వచ్చింది.

గత జనవరిలోనే కేంద్రంతో సమానంగా ఈ కరువు భత్యాన్ని రాష్ట్రోద్యోగులకు హెచ్చించవలసి వుంది. కాని అప్పుడు తాత్కాలికంగానే ఈ హెచ్చింపు జరిగింది. అది కూడా సగదుగా యివ్వకుండా సగం ప్రావిడెంట్ నిధికి జమకట్టారు. ఉద్యోగులు ఇందుకు తమ ప్రాతికూల్యాన్ని తెలిపినప్పటికీ ఏకపక్ష నిర్ణయంగానే ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది.

ఇప్పుడు పెంచిన డి. ఏ. లో కూడా సగభాగం ప్రావిడెంట్ నిధికి చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం; స్టాఫ్ కౌన్సిల్ సమావేశం జరిపి ఉద్యోగుల అభిమతాన్ని తెలుసుకోకుండా తిరిగి ఏకపక్ష నిర్ణయం చేయడం ఎంతమాత్రం సరికాదు.

ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యం యిప్పుడు పెంచిన డి. ఏ. ను ఎట్టి మినహాయింపులు లేకుండా పూర్తిగా ఉద్యోగులకు లభింపజేయడం సముచితం.

ఐక్యత మాత్రమే ప్రయోజనకరం; గారడీ, గమ్మత్తులు నిరుపయోగం

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, కమ్యూనిస్టుపార్టీపై వేస్తున్న అభాండాలకు న్యూఏజ్ పత్రిక సమాధానం

ఐక్యసంఘటన మంత్రి వర్గంలో ముఖ్యమంత్రి బాధ్యత నిర్వహించే వ్యక్తి తన సహచరుల పట్ల కనీస మర్యాదలను విస్మరించారని పాటించారని. ఐక్య సంఘటన నిర్వహణలో పాటించవలసిన సాంప్రదాయాలను నిర్లక్ష్యం చేయరాదు. కాని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌కు ఇవి ఏమీసదనట్లుంది. తన మంత్రి వర్గంలో ఒకవిధమైన సాంస్కృతిక విప్లవాన్ని అమలు జరపాలని వాంఛిస్తున్నటుంది.

శ్రీ ఎ. కె. గోపాలన్‌తో కలిసి నంబూద్రిపాద్ తిరువనంతపురంలో 80 నిమిషాల పత్రికాగోష్ఠి జరిపాడు కమ్యూనిస్టు మంత్రి టి. వి. థామస్‌నూ, ఇతర కమ్యూనిస్టు మంత్రులనూ నిందించాడు మార్క్సిస్టుపార్టీని మితవాదులు అయింది. కాంగ్రెస్‌తోనూ, కేరళ కాంగ్రెస్‌తోనూ కలిసి ఒక నూతన మంత్రివర్గాన్ని ఏర్పరచటానికి కమ్యూనిస్టు మంత్రులు కుట్రచేశారని విందా ప్రచారం సాగించాడు. ఇందుకు తనదగ్గర సాక్ష్యాధారా లున్నాయంటూ నంబూద్రిపాద్ బుకాయించాడు. కాని ఆ పత్రికాలేవో, అవి ఎక్కడనుండి లభించాయో మాత్రం చెప్పకు దాంతోనే ఆయన కేవలం బుకాయిస్తున్నాడని వెల్లడై పోయింది. అయినా నంబూద్రిపాద్‌కు కించిత్తైనా లజ్జలేదు.

విచిత్రకరమైన, రెచ్చగొట్టే స్వభావం కలిగిన, దురుద్దేశపూరితమైన తన ఆరోపణలకు ఆధారాలు చూపవలసిందిగా కేరళ కమ్యూనిస్టు నాయకత్వం సవాలుచేయగా, నంబూద్రిపాద్, గోపాలన్‌లు బెంబేలు పడ్డారు, వారివద్ద ఎట్టి ఆధారాలులేవు. పూర్తిగా అసత్యంతో నిండినవారి ఆరోపణలకు అసలు ఆధారాలేలా ఉండగలవు, ఐక్యసంఘటనలో భాగస్వాములైన ఇతర పార్టీలవారు మార్క్సిస్టు పార్టీ నాయకులు ప్రతిరోజు విరసిస్తారు.

తమ పార్టీలోని ఉగ్రవాదుల వత్తిడి తట్టుకోలేక కల్మష పూరితమైన తమ అంతరాత్మలను మానవుచ్చుకోటానికి పై ఇద్దరు మార్క్సిస్టు నాయకులు నిందారోపణలు దిగారు. తమ అనుచర వర్గంలోని ఉగ్రవాదులను సంతృప్తిపరచాలని. ఐక్య సంఘటన వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చాలని వారి ఎత్తుగడలను అవలంబిస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీపై ఇట్టి అభాండాలు వేసి తమ ఇబ్బందులను తాము అధిగమించగలరని వారు అనుకుంటున్నారు. ఈ అభాండాలు పూర్తిగా అసత్యాలని వారికి తెలుసు. కా—, కేరళ ప్రజలకు. భారతదేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలకు వాస్తవాలను గ్రహించడం ఇంగితజ్ఞాన మున్నదని వీరు గ్రహిస్తే బాగుండేది

నంబూద్రిపాద్ ప్రకటన వల్ల అర్థిక మంత్రి శ్రీ పి. కె. కుంజు తదితరులు, అన్నార్థాన్ని వివారాన్ని వ్యక్తంచేశారు దీనిని బట్టి నంబూద్రిపాద్, తన మంత్రివర్గంతో గాని, ఐక్యసంఘటన సహవ్యవసంఘంతో గాని సంప్రదించకుండానే, ఒక ఎత్తుకు ప్రకారం ఈవిందా ప్రచారాన్ని ప్రారంభించాడని, స్పష్టమౌతున్నది. సంక్షోభంతో సతమతమవుతున్న మార్క్సిస్టుపార్టీ నాయకత్వమే ఈ నింద్రాప్రచార ఖుటను ప్రారంభించి ఉంటుంది. మార్క్సిస్టుపార్టీ నాయకులు తమ కేవైనా అరోపణలుంటే అందుకు సంబంధించిన కమిటీల ముందుంచక, ఇట్టి అబద్ధాలపట్టతో పత్రికలకు ఎక్కడం దేనికి అని ఎవరైనా ప్రశ్నించటం సహజం. ఇందుకు సమాధానం తెలుసుకోవటం కూడా కష్టమేమీకాదు. నంబూద్రిపాద్ ప్రచారంలో పేడుతున్న కట్టుకథలను, ఆయన పార్టీ వారు తప్ప కేరళ మంత్రి వర్గంలోని ఏ ఒక్కరూ, సమన్వయ కమిటీలోని ఏ ఒక్కరూ నమ్మటానికి సిద్ధంగా లేరు. తమ కనే ఆరడీ బహిరంగ నిందాప్రచారానికి తల వత్తారు కాగా ఒక మంత్రి వర్గానికి నాయకుడుగా ఉన్న వ్యక్తి వ్యవహరించవలసిన పద్ధతి ఇదేనా?

మార్క్సిస్టు నాయకులు ఈ విధంగా బురదజల్లడం మానేసి కొత్తకాదు. కనుక మేము రెచ్చిపోయే సమస్యలేదు మార్క్సిస్టు పార్టీ సిద్ధాంతపరమైన దివాళాకోరుతనం అవుతున్నదని దాని నిర్మాణ చిక్కులూ అంతు లేకుండా ఉన్నాయి. ఇవి చూస్తుంటే మూకుమారి కలుగుతున్నది. ఒకప్పుడు కలిసివచ్చిన పోవడం ఈ నిరాశా నిస్పృహలకు దారి తీయటం. ఆత్మహత్యాకరమైన విప్లవకర ఎత్తుగడలను అనుసరించడం. పిడివాద పద్ధతులను అనుసరించడం, ఏమంత నంతో పాన్ని కలిగించే అంశాలవుతాయి. మార్క్సిస్టు వాయువుల విప్లవ వాగాడంబరంవల్ల ఏనాడో బహిర్గతమైనవి. తిరిగి ఆ విషయాన్ని ఇప్పుడు వివరించవలసిన అవసరం లేదు. వారి అనుచరులు ఆ వాయువులను గురించి ఏమను కుంటున్నారో ఎంటీ దాలు.

కాని ఐక్యసంఘటన భవిష్యత్‌పట్ల వారు నక్కప్రదర్శించ ఉద్యమ భవిష్యత్తుపట్ల మాకు శ్రద్ధాసక్తులున్నాయి. ఈ సంఘటనకు నష్టం కలిగించి తద్వారా తమ అంతర్గత విభేదాలను

(మిగతా 4 వ పేజీలో)

'కిలో బియ్యం 75 పైసా కు అమ్మాలి'

కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షుని డిమాండ్

విజయవాడ, జూన్ 10

ఇటీవల విపరీతంగా పెరిగిపోతున్న ధాన్యధరలవల్ల వ్యవసాయ కార్మికులు, పేద, మధ్యతరగతిప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారనీ, ప్రభుత్వం తక్షణమే కదలి కంట్రోలు విధానాన్ని అమలుజరిపి కిలోబియ్యం రు. 0.75 పైసలకు చొప్పున అమ్మించాలనీ కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షుడు శ్రీ కారుమూరి దేవసుందరరావు నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఆయన ఇంకాయిలా తెలియజేశారు:

రోజు కోవిధంగా ధాన్యం ధరలు అనివిరతంగా పెరిగిపోవుచున్నవి. దాగావండే కృష్ణాజిల్లాలో యీ సంవత్సరం, సారవా, దాళవా పంటలు రెండూ బాగావండాయి. దాళవా పంట చేతికందగానే ధాన్యం ధరలు వెనుకాడతాయని వినిపించుచుండెడి. కాని ఎవరూ హూహంటని విధంగా దాళవా పంట చేతికి వచ్చినావటంతోనే ధరలు విపరీతంగా పెరిగి నేడు తీవ్రస్థాయికి చేరాయి.

ప్రభుత్వంవిధ్యుయించినముతక ధాన్యంధర 75 కిలోలబస్తా 34.50 రూ పాయలు, అయితే మే నెలలో అదే బస్తా ధాన్యం బహిరంగ మార్కెట్‌లో రు 41.00 అమ్మింది. జూన్ మొదటివారంలో అదే బస్తా రు 52.00 అమ్ముతోంది. ప్రభుత్వ ధర కిలో బియ్యం 0.74 పైసలు. మే నెలలోహిరంగమార్కెట్‌లో కిలో బియ్యం 81 పైసలు అమ్మింది, నేడు కిలో బియ్యం 1.25 పైసలువాకా అమ్ముతోంది. ఒక్క నెలలోనే ధాన్యం. బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోయాయి

భారతావనికిఆంధ్రరాష్ట్రం ధాన్యాగారం. ధాన్యం పుష్కలంగా వండే మన రాష్ట్రంలో పుట్టిన నేనొకా అన్నమ్లు మనం దాదలు అనుభవించవలసివస్తోంది ఆంధ్రప్రభుత్వం భూస్వాముల వద్దనున్న ధాన్యాన్ని సేకరించలేదు. ప్రతులనుండిలెవీ సేకరించిన ధాన్యం, మన రాష్ట్ర అవసరాలకు సరిపడా వుంది. మిగతా ధాన్యం, యితర రాష్ట్రాలకు ఎగుమతి చేయాలనేది కాకుండా, మిల్లుల నుండి ప్రొక్యూర్ చేసిన ధాన్యంలో సారవా 60 శాతం. దాళవా 80శాతం ధాన్యం బియ్యంగా అదింది యితర రాష్ట్రాలకు ఎగుమతికి అవకాశం కల్పించింది. ఇతర రాష్ట్రాలకు కంట్రోలు ధరలకు బియ్యం నవయి అవుతుంటే, తమ ప్రజల పరితంగా పుత్పత్తి చేయబడ్డ ధాన్యం తాము తరలాకి వచ్చేస్తుటికి. వ్యవసాయ కార్మికుడు బహిరంగ మార్కెట్‌లో బియ్యం రు. 1.25 పైసలు, హెచ్చురేట్లు పెట్టిగొనితీసుకోలేక పొట్ట మాడ్చుకోవలసి వస్తున్నది.

వ్యవసాయ కార్మికుని దినసరి ఆదాయంలో ముప్పాతిక వంతు పెట్టి బియ్యం కొనవలసివస్తున్నది. వరగబడిన కనీస వేతనం పొందుతూ గల వ్యవసాయ కార్మికుని కుటుంబానికి రోజుకి ఒక మరకం బియ్యం అవగా రు.5.00 ల బియ్యం కొంటేగాని దొరుగు, గత పదిహేనురోజులుగా పెరుగుతున్న బియ్యం ధరలనుచూసి పేదవర్గాల తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. ఇదేవిధంగా ధరలు పెరిగిపోతే పేద వర్గాలలో తీవ్ర ఆందోళన చెలరేగేమాడనలుకానవస్తున్నాయి.

ప్రభుత్వంయొక్క అవకతవక విధానాల వల్ల మార్కెట్ ఒడుదుడుకులనుండి గుత్త వర్తకులకు పేదవర్గాలను బలిచేయకుండా, ప్రభుత్వ ఆహార కార్పొరేషన్ ద్వారా స్వయంగా ధాన్యాన్ని సేకరించి, రాష్ట్రానికి సరిపడా రాష్ట్రంలోని అన్నిప్రాంతాలకు ధాన్యం సంపణీచేసి, కిలో బియ్యం 0.75 పైసలకు చొప్పిడిపోలో అమ్మించాలనీ. మిగతా ధాన్యాన్ని మాత్రమే రాష్ట్రేతర ప్రాంతాలకు పోనివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శిక్షింపబడ్డ దొంగ వ్యాపారికిఆస్పత్రిలో సౌకర్యాలు

విజయనగరం, జూన్ 10

విజయనగరం శ్రీనివాసలాడ్జి పై (ఈ లాడ్జి న్యూమెడికల్‌స్టోర్సు యజమాని, విజయనగరం కో అపరేటివు బ్యాంకు అధ్యక్షుడు. మున్సిపల్ అల్లుడుమన్ అయిన శ్రీ సి గోపాలంగారిది) టౌన్ పోలీసులు మే 21 న దాడిజరిపి, మహమ్మద్ రఫీద్ అనే అసామీని, 22 పిస్కిట్లతో పట్టుకొని కేసుపెట్టగా, ఈయనకు గోపాలం జామీను ఇచ్చి విడిపించినాడు. ఆ మరునాడు మే 22 న కోర్టులో కేసు దాఖలుచేయగా 3 వారాలు శిక్ష విధించినాడు. అయితే మహమ్మద్ రఫీద్ మాత్రం జబ్బులేకుండానే ప్రభుత్వ ఆసుపత్రి వరండాలో నెం. 5 మంచంపైన రిజర్వుపోలీసుల కావలాతో హాయిగా పేకాట ఆడుతున్నాడు.

శిక్షపడిన దొంగ వ్యాపారికి జైళ్ళ అధికారులు, ఆసుపత్రులలో డాక్టర్లు ఏవిధంగా సౌకర్యాలు కలుగజేస్తున్నారో ఈఘటన రుజువు చేస్తోంది.

ఒకవైపు రోగులకు ప్రభుత్వ ఆస్పత్రులలో సీటు నిరాకరిస్తూనే, ఏసీ. గ్రాంది, తదితర దొంగ వస్తువులను చేరవేసే దొంగ వ్యాపారులకు మాత్రం ఆసుపత్రులలో అనేక సౌకర్యాలు కలగజేయడం దారుణం అని ప్రజలు అనుకుంటున్నారు. (వి. వి.)

అమెరికన్ మార్కు "ప్రజాస్వామ్యం"

వ్యాఖ్యలు-విమర్శలు

"అమెరికా అంతటి భాగ్యవంతమైన దేశం ప్రపంచంలో మరొకటి లేదు. అంతటి భోగవరాయణత మరెక్కడా కానరాదు. నిజమే. అయితే వారి భోగభాగ్యాలన్నీటికీ మూలం ఆ దేశ ప్రజలలో ఒకరి నొకడు మించవలెననెడి స్పర్థి.

'వహంకారం' తో గాక 'స్వార్థ'తో కొత్తకైశ్వర్యులు, కుబేరులు కావడానికి ప్రయత్నించడంవల్ల దేశసంపద వృద్ధిపొందినా, ఈర్ష్య, అసూయ, ద్వేషం, అసహనం, మొదలైన దుష్టగుణాలు ప్రజలలో నెలకొనగలవని కొందరు మానసిక శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు."

(ఆంధ్రప్రభ సంపాదకీయం జూన్ 9 తేదీ)

డిమాక్రెటిక్ పార్టీలో అధ్యక్ష నామినేషన్ కొరకు పోటీచేస్తున్న సెనెటర్ రాబర్ట్ కెనడీ అత్యంత దారుణంగా హత్య చేయడంతో అమెరికాలో ప్రజాస్వామ్యానికివున్న విలువలను గురించి ప్రపంచమంతటా తర్జన భర్జనలు బయలుదేరాయి. అమెరికన్ తత్వవేత్తలనూ, మానసిక శాస్త్రజ్ఞులనూ అదే మీమాంస వేధించుతున్నదని వార్తలు తెలుపుతున్నాయి.

పైన ఉదహరించిన ఆంధ్రప్రభ సంపాదకుని నందేహంకూడా ప్రపంచమంతటా జరుగుతున్న తర్జన భర్జనల్లో భాగంగానే పరిగణించవచ్చు. ఇంగిత జ్ఞానమున్న వారందరికీ ఇలాంటిజిజ్ఞాస అన్వేక కలుతుతుంది.

ఐతే పెట్టుబడిదారీ రాజకీయ వేత్తలు గుత్తవ్యాపారుల పత్రికా సంపాదకులు అమెరికా భాగ్యభోగ్యాలను గురించి స్తోత్రపాఠాలను వల్లించడం పరిపాటి. పెట్టుబడిదారీ సమాజంలోని 'స్వర్గము' వేర్వేరు ప్రపంచంలోని 'పోటీగా - కాంపిటీషన్'గా కీర్తించడం తమ ధర్మంగా వారు భావించే వారు. ఇప్పటికైనా "ప్రపంచ మంతటికీ భాగ్యవంతమైన అమెరికా" కాంక్షించుతున్న హింసాత్మక ప్రవృత్తిని గురించి వారికి జిజ్ఞాస రేకెత్తడం శుభసూచకమే!

* * *

వాస్తవానికి పెట్టుబడిదారీ సమాజంలో జరిగే 'పోటీ' అనేక జనసామాన్యం ప్రయోజనాలను కాపాడేందుకు వినియోగపడే ఆరోగ్యకరమైన 'కాంపిటీషన్' కానేకాదు, జనసామాన్యాన్ని మోసపుచ్చేందుకు, వారిని ఆర్థికంగా దోచుకునేందుకు గుత్తవ్యాపారులు సాగించే ప్రచారం మాత్రమే. ఈ వందలా కిల్లింలో అరికిలేని గుత్తవ్యాపారులు తమ వర్గంలోని కింది తరగతులవారిని పైకం గుడగాయ స్వాహా చేస్తుంటారు.

చిన్న చేపలను పెద్దచేప మింగేమత్స్య న్యాయం పెట్టుబడిదారీ సమాజంలో నిరంతరాయంగా అమలుజరుగుతుంటుంది. కొందరి మంది కోటీశ్వరులు మరింత ధనికులౌతుంటారు. అశేష జనసామాన్యం రెక్కలుముక్కలుచేసుగాని దొక్కలినిండని దుస్థితికి దిగజారుతారు, అంచేత పెట్టుబడిదారీ సమాజంలోని ఆర్థిక పోటీ హింసాపూరితమైనది.

అందువల్లనే పెట్టుబడిదారీ వ్యవస్థకే హద్దూ మహాశయులు అధికసంఖ్యాకులపై అల్పసంఖ్యాకుల నియంత్రత్వమూ నిరసించడం జరిగింది!

కాగా అమెరికాలో పెట్టుబడిదారీ 'ప్రజాస్వామ్యం' మరింతవికృతరూపందరించింది. యుద్ధోన్మాదులు, శ్వేతజాత్య హంకారులు విలయ తాండవం చేస్తున్నారు. అణుయుద్ధ ప్రమాదానికి ప్రపంచ శాంతిని బలిచేయరాదన్న అధ్యక్షుడు కెనెడీ కొలిచి వంపత్వరాత్రికసేహత్యచేశారు. అమెరికన్ గాంధీగా పేరుపొందిన నీగ్రో నాయకుడు కింగును రెండునెలల క్రితమే కాల్చి చేశారు.

వియత్నాం యుద్ధాన్ని ఆపుచేయాలనీ, అమెరికాలో పౌరహక్కులను రక్షించాలని మరికి గూడాలను కొంగించి నీగ్రోలకు సమాన హక్కులకు ప్రసాదించాలనే కార్యక్రమం ప్రాతినిధికగా డిమాక్రెటిక్ పార్టీలో అధ్యక్ష నామినేషన్‌కొరకు సెనెటర్ రాబర్ట్ కెనడీ బరిలోకి దిగారు. ప్రాథమిక ఎన్నికల్లో విజయం పొందుతున్న సమయంలో కెనడీని కాల్చివేసారు.

వరుసగా జరుగుతున్న ఈ హత్యలవెనుక యుద్ధోన్మాదులు, గుత్తవ్యాపారులు క్షుద్ర వుందరవడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతియేటా వందల కోట్ల డాలర్ల ధనం ఇచ్చుచేసే అమెరికా నేర పరిశోధనాలయంతవరకు అధ్యక్షుడు కెనడీ హత్యకు దారితీసిన క్షుద్రతను బయటపెట్టలేదు. ముద్దాయిగా అరెస్టు చేసిన అస్వాల్డును పోలీసుల అధీనంలో వుండగానే నైట్‌క్లబ్ యజమాని కాల్చివేస్తాంటి, పాత్రధారులను మట్టు చేస్తాంటే నోరుమూసుకుంటి,

నీగో నాయకుడు కింగును హత్యచేసిన దుండగీడు వారి అమ్మకుడు అవకాశమిచ్చింది. ఇంతవరకు తేలుపెట్టలేదు.

సెనెటర్ కెనడీని చంపిన ముద్దాయి హత్యచేయడమే జైళ్ళకి పిస్తోళ్ళు ఎంపేయుటకు యువతి ప్రయత్నించిందని వార్తలు వచ్చాయి.

వీటన్నిటిని పరిశీలిస్తే ఈహత్యల వెనుక నడుపుకుడిగలవర్గాల క్షుద్ర వుందని బోధపడుతుంది. అంతేగాని కొందరు వ్యాఖ్యానిస్తున్న అమెరికన్ జనసామాన్యంలోనే కొందరు ప్రవృత్తి పుట్టుకలా అన్వయించడం సరికాదు, అమెరికన్ పాలకవర్గం బుద్ధిపూర్వకంగా చేస్తున్న దుండగాలను ప్రజలకు అపాదించడమే అవుతుంది.

ఏమంటే అదే అమెరికాదేశంలో ప్రభుత్వ యాజ్ఞాధీన వర్గాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, నీగ్రో తదితర పీడిత ప్రజల తీవ్ర పోరాటాలు సాగించబడుతున్నవి. అట్టివారందరికీ పెనెటర్ కెనెడీ ఆశాజ్యోతిగా మారుకొన్నారు. ఈ విషయాన్ని పరిహరించలేని యుద్ధోన్మాదులు, గుత్తవ్యాపారవర్గాలే కెనడీ హత్యకు ప్రోత్సహించారనీ, కారణులనీ ఎంతవలసి వుంటుంది.

* * *

కెనడీ హత్యానంతరం అమెరికన్ పాలకవర్గం జరుపుతున్న మంతనాలు గుర్తించి కొన్నివార్తలు వస్తున్నవి. జాన్సన్ ప్రభుత్వ పాలసీలను సమర్థించి అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షుడు హంఫ్రేను డిమాక్రెటిక్ పార్టీ నామినేషన్ కొరకు పోటీ చేస్తున్నారు. ఇతడిని అధ్యక్ష కాండిడేటుగా మార్చి, రాబర్ట్ కెనడీ తమ్ముడు ఎడ్వర్డు కెనడీని ఉపాధ్యక్ష అభ్యర్థి కాండిడేటుగానూ నిర్ణయించాలని డిమాక్రెటిక్ పార్టీ పెద్దలు ప్రయత్నిస్తున్నారు. దీనివెనుక జాన్సన్ మద్దతు కూడా వుండవచ్చు.

ఈ విధంగా దారుణహత్యల వల్ల ప్రజా పీఠంలో కెనడీ బయటపడినా వచ్చిన కీర్తి ప్రతిష్ఠలను వినియోగించుకోవటానికి పాలక వర్గాలు పన్నాగాలు కల్పించుకుంటి. రెండోస్థానం జాన్సన్ ప్రభుత్వ దుష్ట విధానాలను బయటపెడుతున్న ప్రజాపక్షాలకు, యువతరానికి ప్రాతినిధ్యంవహించే నాయకుని అధ్యక్ష అభ్యర్థి లేకుండాచేయాలనే దుర్బుద్ధి కూడా దోగుకవచ్చుంది.

ఐతే ఇందుకొరకు హంఫ్రీ మెకార్తీ మధ్య జరిగిన మంతనాల వివరాలు మాత్రం తెలుస్తున్నవి. ఇలాంటి అవకాశవాద రాజీ సలహాలంటి మెకార్తీ ఎన్నిక ప్రచారాన్ని సాగిస్తున్నట్లుగా వార్తలు తెలుపుతున్నాయి.

ఏమైనప్పటికీ కెనెడీ హత్యతోనాటు అమెరికా పాలకవర్గ ప్రతిష్ఠ ప్రపంచ మంతటా దెబ్బతింది. ఎన్నికలను నిర్వహించి యాస్థానాన్ని అమెరికా పాలకవర్గం పొందడం దుర్లభం.

ప్రభుత్వ విధానాలకు సమైక్య ప్రతిఘటన

తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

అమలాపురం, జూన్ 9

రైతాంగంపై వివిధ రూపాలలో పన్నులభారాన్ని పెంచుతున్న రాష్ట్ర ప్రభుత్వ దివాలాకోరు విధానాలను సమైక్య పోరాటాల ద్వారా ప్రతిఘటించేందుకు సిద్ధం కావలసిందిగా. జూన్ 27 వ తేదీనుండి శాసనసభ ఎదుట జరుగు సత్యాగ్రహ పోరాటంలో పాల్గొన వలసిందిగాను తూర్పు గోదావరి జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ రెడ్డి కొండలరావు రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

ఇంకాయిలా తెలియజేశారు.

1962 వ సంవత్సరము పూర్వమున్న పన్నులకు రెట్టింపు చేసిన ప్రభుత్వం గోదావరి దాటకే నిర్మాణానికి డబ్బు లేకనే పాపుతో మొదలెత్తి యింతవరకు కాలయాపనచేస్తూనే యున్నది అనవద్ద పిలుపునిచ్చి ప్రమాదకర పరిస్థితిలో వున్నది అంటూ మిత్రా కమిటీ చేసిన సూచనల మేరకు సత్యగ్రహ వ్యూహరేఖ నిర్మించాల్సి వుంది. దేశంలో ఆహారకొరత తీవ్రంగా వున్న యీ దశలో అనేక కష్టాలకు ఎట్టి ప్రమాదం సంభవించినా రాగల పరిణామాలు ఊహించడం భయంకరంగా వుంటుంది దాదాపు 14 లక్షల యకరాల మొదటి పంట. 5 లక్షల ఎకరాల రెండవ పంట, నండే భూములు నీటుకడి కనీసం 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటాయి. అంచేత సుమారు 80 కోట్ల రూపాయల జాతీయాదాయం తగ్గిపోతుంది. ప్రభుత్వం నిర్వహించే మరుకు ప్రకారం ఇప్పటికే కష్టమైనా ఎకరాకు 50 రూపాయలు చొప్పున నిరాశమిచ్చుటకు రైతులు అమోదం తెలియజేస్తున్నారు

అయినా ప్రభుత్వం యింకా బ్యారేజి నిర్మాణానికి తుదిరూపం యిస్తూ రిపోర్టు ప్రకటించి యుండలేదు. బ్యారేజి నిర్మాణం పర్యవసానం జరగాలనే రైతాంగం యొక్క తహతహ నిస్పృహగా రూపుకుట్టుకున్నది. కోట్లాది రూపాయల భూమిస్తున్నను నీటి తీరదనూ నెట్టివేయుచున్న రైతాంగం అదనపుభారం ఏ దృష్టితోనూ భరించ వలసిన అవసరం లేదు. రైతులు నుండివసూలు చేసిన పొమ్ములు భవిష్యత్తులో రైతాంగం చెల్లించవలసిన పన్నులలో సర్దుబాటు చేసుకొనుటకు ప్రభుత్వం అవకాశమిస్తుందా? లేదు.

దీనికి అదనపన్ను వసూళ్లకు జరిగిన పరిష్కారాలు మార్గం కనుగొనుట కష్టంకాదు. ఇతర రాష్ట్రాలు దారికి ఆహార ధాన్యాలను అందచేయాలని విన్నవించేసి కేంద్ర ప్రభుత్వ దాక్షిణ్యతనుకూడా ఎదురు నిరీక్షించకుండా ఇప్పటికుండి పరిష్కారాలు వ్యతిరేకంగా అభిప్రాయాన్నికూడ గట్టవలసి యున్నది, ప్రతి నియోజకవర్గ శాసనసభ్యులు కడుపుమీద మన అభిప్రాయాన్ని వ్యక్తపరచి అంచు కమగుణంగా శాసనసభలో వ్యవహరించమని కోరవలసియున్నది; దానికి సిద్ధపడుగానే ఈ నెల 27 వ తేదీ నుండి రాష్ట్ర శాసనసభ ఎదుట, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘమువాడు చేయ తలపెట్టిన సత్యాగ్రహ పోరాటంలో రైతాంగం అంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసి వున్నది.

6వ నెంబరు తయారీలో మోసం

దేవరకొండ తాలూకాలో

దేవరకొండ, జూన్ 11

నల్గొండజిల్లా దేవరకొండ తాలూకాలో 6 వ నెంబరు నోటీసు ఇవ్వకుండానే కొత్తగా 5 వ నెంబరు నోటీసులు తయారు చేయవలసినదిగా గ్రామోద్యోగులకు ఉత్తర్వులిచ్చారు. వాస్తవంగా జరగాలని వత్తిడి చేయటంతో పటేలు సత్యారీలు 5 సంవత్సరాల లెక్కలను సక్రమంగా వరిశీలించకుండానే హడావిడిగా కిస్తీ బందీలు తక్కువని లెక్కలు తయార

రేడియో

గురువారం జూన్ 13
శక 1890 * జ్యేష్ఠ 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6.00 వందేమాతరం. సుప్రభాతం ప్రసారవిశేషాలు. 6.10 భక్తిరంజని. రంగనాథ స్తవం: 6 40 అం. వా: 6.45 భక్తి ముక్తి 7. 6.50 వాద్య సంగీతము: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ - పిల్లల్లకు: 7.30 షేక్ చిన్నమౌలా సాహెబ్ - నాదస్వరం: 8.00 అం.వా: 8.15 హిం.వా: 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 షేక్ చిన్నమౌలా సాహెబ్. 1.30 అం. వా: 1.40 హిం. వా. 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 గ్రామజ్మ్ - కదంబ కార్యక్రమం: 6.30 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం: 7.00 తె. వా: 7.15 ఎంట పిల్లలు: 7.45 రాగం, తానం, పల్లవి: 8 30 రేడియో న్యూస్ రీల్: 8.40 వాద్య సంగీతము: 9 00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 హైదరాబాద్ రిలే: 10.00 బెంబై సైదాబాద భాగవతర్: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.30వందేమాతరం: సుంగళధ్వని - కార్యక్రమవివరణ. 6.40 అం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 వి. రిలే: 7.30 గానసుధ: 7 45 వాద్య సంగీతం: 7.55 సూక్తి ముక్తావళి. 8.00 అం. వా: 8.15 హిం వా: 8.30 వి. ఎస్. లక్ష్మీనారాయణన్ - గాత్రం: 9.00 వాతావరణసూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వి. ఎస్. లక్ష్మీనారాయణన్ - గాత్రం: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం.వా: (ఉర్దూ) హైదరాబాదు - కడపటి మాత్రమే). 6.20 ముఖ్యప్రకటనలు.నిజాము సంగీతం: 6.30 బాలమోర్: 7.00 తె. వా: 7.15 పురాణ కాలక్షేపం - మల్లాది తండ్రి శేషశాస్త్రి: 7.30 చిత్రసీమ: 7.45 వి. రిలే: 8.30 ఎరియయ్యతం. 8.45 లలితసంగీతం. వి. లీల, ఘంటసాల, కమలా తండ్రూఫి: 9.00 అం. వా: 9.15 ఫస్టుసుందరి: 9.30 అఖిలభారత రూపక కార్యక్రమం: 10.00 మ. మల్లికార్జునశర్మ - వయోలిన్: 10.30 అం. వా: 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన - జన-గణ-మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

పాత 5.55 నుండి రాత్రి 10.40 వరకు

కనివారములు మాత్రము

సాయ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

పాత 5.55 నుండి రాత్రి 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

263 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 విలయ విద్వాంసుడు - స్వరమండల్: 2.10 ఉ. వా: 2.20 విలయ విద్వాంసుడు - స్వరమండల్. 2.30 యూసుఫ్ హుస్సేన్‌ఖాన్ - 2.50 మగం సంగీత్: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 7.30 అప్పా పసంత్ 8.00 తిరువళ్ళువర్ విశ్వమానవత - ప్రవచనం (హిందీ) 8.15 విలయ విద్వాంసుడు - స్వరమండల్: 8.30 రేడియో న్యూస్‌రీల్: 8.40 శంకరరావు వీణాపూర్‌కర్: 9.00 చిత్రఫిల్మ్ సే: 9.15 ఉ వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.57 వందేమాతరం, సుంగళధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీతసుధారి. ఎన్నిరుతిరుమురై పాడర్‌గళ్ 7.30 మదురై ఎస్. కృష్ణన్ - గాత్రం, వి. గోపాలస్వామి నాయకర్ - వయోలిన్, మద్రాస్ ఎ కన్నన్. మృదంగం: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా. 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

[సాయ 5.30 నుండి 6.05 వరకు 60.98 మీటర్లపై గూడా]

సాయంత్రము: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ తెలుగిగళ్: 6.30 మహాకవుండలి, రఘవీకోనమోహిత్రము సీరియల్ కథనిక - 5 వ భాగము. 7.00 తె, వా: 7 15 ఆంజని. 7.30 చిత్రగానం: 8.00 వి. ఎస్. నారాయణస్వామి - గాత్రం: 8.30 రేడియో న్యూస్ రీల్. 8 40 వాద్య సంగీతం - క్లారినెట్. వయోలిన్. 9.00 అం. వా: 9.15 ఢిల్లి నుండి రిలే: 9.30 ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ - వయోలిన్: 10.00 చిత్రగానం: 10.30 అం వా: 10.35 వాతావరణం సూచన జన గణ మన ప్రసార సమాప్తి.

"టీచర్ల తొలగింపు పరిత్యరద్దుచేయాలి"

రాష్ట్ర ఉపాధ్యాయ నాయకుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ విజయరామరాజు ప్రకటన

కడప, జూన్ 11

గత విద్యా సంవత్సరంనుండి నియమింపబడిన ఉపాధ్యాయులను తొలగించాలన్న ప్రభుత్వ ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ఉపాధ్యాయ నాయకుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ విజయరామరాజు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరినారు.

పొదుపు చేయాలను కున్నప్పుడల్లా ప్రభుత్వానికి విద్యారంగము ఉపాధ్యాయులు వెంటనే గుర్తుకు వస్తారు. ఎక్కడ పొదుపు చేయాలో అక్కడ వదిలేసి అనవసరంగా ఖర్చు పెట్టవలసినచోట పొదుపు చేయడం ప్రభుత్వానికి పరిపాటియై పోయింది. 1967 మే నెలలో వేలాది టీచర్లను విధుల్లోనికి తిరిగి చేయడానికి ప్రభుత్వం అన్ని సన్నాహాలను చేసింది. టీచర్ల జాగృతికంగా ప్రభుత్వ ఎత్తులను వమ్ము చేయబడినవి. తన ఉత్తర్వుల అమలును తాత్కాలికంగా వాయిదా వేసుకోక తప్పిందికాదు ప్రభుత్వం.

తిరిగి సరిగా ఒక సంవత్సరానికి దాదాపు 14 వేలమంది టీచర్లను ఉద్యోగాన్ని చెప్పివేయడానికి ప్రభుత్వం సిద్ధంచేసింది. ఒక్కొక్క ఉపాధ్యాయుని కుండవలసిన కనీస విద్యార్థుల బోధన సంఖ్యను 30 వరకు పెంచడము ఈ రెండు ఉత్తర్వులకు ప్రాథమికంగా కొన్నివేల టీచర్లను తగ్గించడానికి నిర్ణయించుకొని ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పెంచడమన్నది కేవలం కృతిమమైనది. విద్యా ప్రమాణాల పతనము అనేది గొప్పదానికి యింతకంటె వమ్ముకాని ఆయుధం మరొకటి లేదు.

13.5.68 రేడియో జరిపిన ప్రభుత్వ ఉత్తర్వు ఆంధ్ర అధ్యాపకులలో తీవ్ర సంచలనం కలిగించింది. చుట్టూ వ్యాపించిన వ్యతిరేకత దృష్ట్యా ఈ ఉత్తర్వును నైతికంగా ప్రభుత్వం నడిపించక తప్పింది కాదు. ఒక ఉత్తర్వును వెనక్కి చేయడానికి లేదా ఒక ఉత్తర్వును మార్పు చేయడానికి ఉద్దేశించినపుడు దానిస్థానే మరో ఉత్తర్వును యివ్వ సంకల్పించి నపుడు అన్ని సమస్యలను కూలంకషంగా తర్కించడం అందుకు సంబంధించినవారితో సమాలోచించడం మన ప్రభుత్వం చేయదు. మన ప్రభుత్వం పట్టుదలగా అంచరచుకొన్న దుస్థితాలలో యిదొకటి.

1.5.67 తర్వాతనియామకమైన కాంట్రాక్టు టీచర్లను తొలగించాలన్న ప్రస్తుత ఉత్తర్వు ప్రభుత్వ అనాలోచిత మన పద్ధతులకి మరో తక్కువస్థాయి ఉదాహరణ కాంట్రాక్టు అన్న పదానికి నిర్వచనం చెప్పబడలేదు. పర్మనెంటు పోస్టులకు నియమింపబడినవారు పెంపరరీ వారైనా వారిని తొలగించడం అసంబద్ధమైన విషయం. అలాగే పానల్ అభ్యర్థులను వారికి ప్రొబేషను నీరియడు పూర్తి చేయబడలేదుగాన పెంపరరీవారని నామకరణ చేసి పూర్తుచేయడం క్రమవిరుద్ధం డబ్బు మిగుల్చుకోవాలన్న పిసినారితనంతప్ప. విద్యాభివృద్ధి ధ్యేయం ఇందులో కంటికగాన పెట్టి వెతికినా కన్పించదు. హైస్కూళ్ళకు ఈ ఉత్తర్వును వర్తింపజేయడమంటె అంతకంటె శుద్ధ మూర్ఖత్వం మరొకటి వుండదు. హైస్కూళ్ళలో సెక్షన్లను బట్టి పోస్టులు మంజూరు. టీచర్ల నియామకం జరుగుతుంది. హైస్కూళ్ళలోగల పెంపరరీ టీచర్లను 1.5 67 తర్వాత నియమింపబడిన వారిని తొలగించడమంటే ఆయా పోస్టులను పోరించు వారెవరో తెలియదు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీస్తే, జిల్లా పరిషత్తు ఛైర్మన్ - ఎంతమంది అప్పుగల మని ప్రశ్న - అంతమందిని నియమించడానికి ప్రత్యేక నిర్మాణం యిస్తానని చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ కర్మకాండ పూర్తి కావడానికి కనీసం మూడునెలలైనా పట్టుతుంది అంతవరకు విద్యార్థులు తరగతి గదిలో ఆకతాయంగా మూగి కూచోవాలి: అనాలోచిత ఉత్తర్వు అని తెలుసున్న తర్వాత కూడ యిన్ని తిరుగుడులు యెందుకో దురూహ్యం.

ప్రభుత్వ వైఖరి విద్యాశాఖపైన, అధ్యాపకులపైన పగిబట్టినట్టు ఎవరైనా అనుమానించడానికి అవకాశం వుంది. ఇది ప్రజాకాంక్షా వుల్లంఘనానికి తీవ్ర ప్రతిబంధకం. అందువల్ల 1.5.67 తర్వాత నియమితులైన కాంట్రాక్టు టీచర్లను తొలగించాలన్న ఉత్తర్వును వెంటనే ఉపసంహరించుకోవి.విద్యాభివృద్ధి కార్యక్రమాలు పరిమితంగానైనా ముందుకు సాగడానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆఫీసరు లేని లేబరు ఆఫీసు

కరీంనగర్ లో

కరీంనగర్, జూన్ 11

కరీంనగర్‌లో లేబరు ఆఫీసుంది. కాని లేబరు ఆఫీసరు మాత్రం వుండరు స్థానికంగా కార్మిక తగాదాలగురించి ఎన్నిసార్లు ఆఫీసుకెళ్ళినా ఆఫీసరు వర్యటనలో వున్నట్లు చెబుతారు.

గతంలో లేబరు ఆఫీసరు కార్యాలయం పట్టణం మధ్యలో వుండేది. కాని ఈ మధ్య ఆఫీసును ఎవరూరాకూడదని కాబోలు దాన్ని ఎత్తివేసి, ఒకమారుమూలకి పెట్టారు. లేబరు ఆఫీసరుగారి భార్య హెడ్ మిస్ట్రెస్‌గా నిజామాబాదులోవుండడం కారణాన ఆఫీసరుగారి మకాం నెలలో ఎక్కువ దినములు అక్కడే వుంటుంది. నెలకు ఒక్కరెండురోజులు కరీంనగర్‌లో మకాం పెట్టినా, ఆ వచ్చేరోజు కూడా బస్సుల్లోనే తెలియదు.

పెరుగుతున్న ఆహార ధాన్యాల ధరలు

పాలకొల్లు జూన్ 10

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం తాలూకాలో ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవని నాటిని అదుపులో పెట్టడం ప్రభుత్వం చూసుకోవాలని. ఇటీవల జరిగిన తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం రిజూల్ చేసింది.

తరిగి సరిగా ఒక సంవత్సరానికి దాదాపు 14 వేలమంది టీచర్లను ఉద్యోగం చెప్పివేయడానికి ప్రభుత్వం సిద్ధంచేసింది ఒక్కొక్క ఉపాధ్యాయుని కుండవలసిన కనీస విద్యార్థుల బోధన సంఖ్యను 30 వరకు పెంచడము ఈ రెండు ఉత్తర్వులకు ప్రాథమికంగా కొన్నివేల టీచర్లను తగ్గించడానికి నిర్ణయించుకొని ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని పెంచడమన్నది కేవలం కృతిమమైనది. విద్యా ప్రమాణాల పతనము అనేది గొప్పదానికి యింతకంటె వమ్ముకాని ఆయుధం మరొకటి లేదు.

13.5.68 రేడియో జరిపిన ప్రభుత్వ ఉత్తర్వు ఆంధ్ర అధ్యాపకులలో తీవ్ర సంచలనం కలిగించింది. చుట్టూ వ్యాపించిన వ్యతిరేకత దృష్ట్యా ఈ ఉత్తర్వును నైతికంగా ప్రభుత్వం నడిపించక తప్పింది కాదు. ఒక ఉత్తర్వును వెనక్కి చేయడానికి లేదా ఒక ఉత్తర్వును మార్పు చేయడానికి ఉద్దేశించినపుడు దానిస్థానే మరో ఉత్తర్వును యివ్వ సంకల్పించి నపుడు అన్ని సమస్యలను కూలంకషంగా తర్కించడం అందుకు సంబంధించినవారితో సమాలోచించడం మన ప్రభుత్వం చేయదు. మన ప్రభుత్వం పట్టుదలగా అంచరచుకొన్న దుస్థితాలలో యిదొకటి.

1.5.67 తర్వాతనియామకమైన కాంట్రాక్టు టీచర్లను తొలగించాలన్న ప్రస్తుత ఉత్తర్వు ప్రభుత్వ అనాలోచిత మన పద్ధతులకి మరో తక్కువస్థాయి ఉదాహరణ కాంట్రాక్టు అన్న పదానికి నిర్వచనం చెప్పబడలేదు. పర్మనెంటు పోస్టులకు నియమింపబడినవారు పెంపరరీ వారైనా వారిని తొలగించడం అసంబద్ధమైన విషయం. అలాగే పానల్ అభ్యర్థులను వారికి ప్రొబేషను నీరియడు పూర్తి చేయబడలేదుగాన పెంపరరీవారని నామకరణ చేసి పూర్తుచేయడం క్రమవిరుద్ధం డబ్బు మిగుల్చుకోవాలన్న పిసినారితనంతప్ప. విద్యాభివృద్ధి ధ్యేయం ఇందులో కంటికగాన పెట్టి వెతికినా కన్పించదు. హైస్కూళ్ళకు ఈ ఉత్తర్వును వర్తింపజేయడమంటె అంతకంటె శుద్ధ మూర్ఖత్వం మరొకటి వుండదు. హైస్కూళ్ళలో సెక్షన్లను బట్టి పోస్టులు మంజూరు. టీచర్ల నియామకం జరుగుతుంది. హైస్కూళ్ళలోగల పెంపరరీ టీచర్లను 1.5 67 తర్వాత నియమింపబడిన వారిని తొలగించడమంటే ఆయా పోస్టులను పోరించు వారెవరో తెలియదు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీస్తే, జిల్లా పరిషత్తు ఛైర్మన్ - ఎంతమంది అప్పుగల మని ప్రశ్న - అంతమందిని నియమించడానికి ప్రత్యేక నిర్మాణం యిస్తానని చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ కర్మకాండ పూర్తి కావడానికి కనీసం మూడునెలలైనా పట్టుతుంది అంతవరకు విద్యార్థులు తరగతి గదిలో ఆకతాయంగా మూగి కూచోవాలి: అనాలోచిత ఉత్తర్వు అని తెలుసున్న తర్వాత కూడ యిన్ని తిరుగుడులు యెందుకో దురూహ్యం.

ప్రభుత్వ వైఖరి విద్యాశాఖపైన, అధ్యాపకులపైన పగిబట్టినట్టు ఎవరైనా అనుమానించడానికి అవకాశం వుంది. ఇది ప్రజాకాంక్షా వుల్లంఘనానికి తీవ్ర ప్రతిబంధకం. అందువల్ల 1.5.67 తర్వాత నియమితులైన కాంట్రాక్టు టీచర్లను తొలగించాలన్న ఉత్తర్వును వెంటనే ఉపసంహరించుకోవి.విద్యాభివృద్ధి కార్యక్రమాలు పరిమితంగానైనా ముందుకు సాగడానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సర్వారాయ నూలుమిల్లు లాకౌటు ఉపసంహరించాలి

శ్రీ డి. మృత్యుంజయరావు ప్రకటన

విజయనగరం, జూన్ 11

స్థానిక సర్వరాయ నూలుమిల్లు లాకౌటునువిరమింపచేసి మిల్లులోని సుమారు 400 మంది కార్మికులకు న్యాయం చేకూర్చవలసిందిగా జూట్ వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ డి మృత్యుంజయరావు నేడొక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

ఇంకా యిలా తెలియజేశారు.

సర్వారాయ నూలుమిల్లు పేనేజీమెంటు యూనియన్ విచ్ఛిత్తికై విశ్వప్రయత్నాలు చేస్తూ చురుకుగానున్న 11 మంది కార్మికులకు వని మందగించుకున్నారనే ఆరోపణతో చార్జీషీట్లు యివ్వడమైనది. తాత్కర్యను కార్మికులంతా ఐక్యంగా విరసించడంతో యజమాని మే 27 తేదీ నుండి ఆకస్మికంగా లాకౌటు ప్రకటించివున్నారు. ఇప్పుడు కార్మికులను పేనేజీమెంటు అనేక విధాలుగా గురిచేయడమవుతున్నది.

ఏలూరు ఆసుపత్రి పనివారలు ప్రత్యక్ష చర్యకు సిద్ధం

ఏలూరు, జూన్ 10

ఆస్పత్రి సిబ్బందిని సూపరింటెండెంటు, ఆర్. యం. ఓ, సూపరింటెండెంటుకు అసిస్టెంట్ అయిన శ్రీ జగన్మోహనరావు క్రింది ఉద్యోగులను "వారే"-"ఒరే" అని అసభ్యంగా, అగౌరవంగా పిలుస్తూ.ఎంప్లాయీస్ యూనియన్‌పై విపరీతంగా అరోపణలు చేయడం పరిపాటియైపోయిందని. అంతేగాక అవమర్యాదకరంగా వున్న ఇతర కోర్కెలు త్వరలో పరిష్కరించకపోతే ప్రత్యక్ష చర్యకు తలపడక తప్పదని హెచ్చరిస్తూ ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఏలూరు బ్రాంచి వర్క్ నత్య సమావేశం హెచ్చరించింది.

ఏలూరు బ్రాంచి జనరల్‌బాడీ సమావేశం యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. పోతురాజు అధ్యక్షతన మే 22 వ తేదీన జరిగింది.

జూన్ 10తారీఖులోపు సూపరింటెండెంటు యి లాంటి హెచ్చరికే యిత్తవలసింది. పనివారల కోర్కెలు పరిష్కరించకుండా పూడుకోకపోయినచో 11 వ తారీఖు నుండి పనివారు అనిశ్చితంగా నల్లబాడీలు ధరించి ఆసుపత్రి ఎదుట నిరసన ప్రదర్శనలు జరుపుతారు. అత్యవసరి ప్రత్యక్ష చర్యకు తలపడక తప్పదని - జనరల్ బాడీ సమావేశం ప్రభుత్వానికి హెచ్చరించింది.

అంతేగాక - పశ్చిమగోదావరి జిల్లా మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ సమావేశం శ్రీకె.అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కూడా ప్రభుత్వానికి - ఆరోగ్య వైద్య శాఖాధికారులకు యి లాంటి హెచ్చరికే యిత్తవలసింది. ఎలాటి నోటీసులు యివ్వకుండా జస్తుచేయడకు ముప్పుటు సిద్ధపడినారు. రైతుకు ఇతర ఆస్తులు వున్నవటికి పాడిబ్రతికు నిర్దాక్షిణ్యంగా జప్తుచేసుకొని వెళ్ళారు. రైతు కార్యకర్తలు వత్తిడి పరిచితంగా జప్తుచేసినట్లు ఒక రసీదు మాత్రం గ్రామస్థులకు యిచ్చారు.

రైతు నత్వరపే పోలీసువ్వారా నోటీసు యిచ్చారు.

పాడిబ్రతికు జప్తుచేయడం అక్రమమనీ, అందువల్ల దానిని తన స్వాధీనం వెంటనే చేయవలసిన, అందుకు తప్పక సివిల్, క్రిమినలు, పర్యాయ జపసమయమని ఆ నోటీసులో తెలుపబడింది.

గుంటూరుజిల్లా యన్. జి. వో. వార్షిక సభ

గుంటూరు, జూన్ 10

గుంటూరు జిల్లా యన్. జి. ఓ ల సంవత్సర వార్షికసభ గుంటూరు, వైద్యకళాశాలలో జూన్ 2వ తేదీన జరిగింది. ఉపసంఘం జరిగిన కార్యవర్గ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఈక్రింది వారు ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులుగా శ్రీ డి. వెంకటేశ్వర్లు, ఆఫీషియేటింగ్ అధ్యక్షులు శ్రీడి. నరసయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ యల్ రామిరెడ్డి, శ్రీ ఎం. ఎ. సుకూర్, శ్రీ వి. వెంకటేశ్వర్లు, శ్రీ పి. వి. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రీ దక్షిణామూర్తి, కార్యదర్శులుగా శ్రీ కె. వంకటరావు, శ్రీ యమ్. ఎం. యస్. పద్మనాభం, శ్రీ యన్. వేంకటేశ్వరరావు, కోశాధికారిగా శ్రీ పి. శ్రీ నివాసులు.

పాలకులాలు శ్రీ ఎ. శ్రీ రామ లు (ఆంధ్రప్రదేశ్ యన్. జి ఓ అధ్యక్షులు) అధ్యక్షతన యన్. జి ఓ సభ జరిగింది శ్రీ యన్. వి. సుబ్రహ్మణ్యం బి. ఏ. యన్. యన్. జి. ఓ కడపు భర్యం జీవముల గురించి వివరించినారు. శ్రీ జి. కుమార స్వామిరెడ్డి కలెక్టరు (పి. పి) యన్.జి.ఓ ల ప్రభుత్వ రంగంపకు పిపిధంగా వహించవలసిన సమస్యలకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

తమపరి ఆలంలో గెలుపొందినవారికి శ్రీ జి. కుమారస్వామిరెడ్డి బహుమతులు పంచిపెట్టారు. శ్రీ యం. దక్షిణామూర్తి ధన్యవాదాలు పలికారు.

చివరన నర్వే డిపార్టుమెంటు వారికి సేవాత్మాన్ అప్పుడు ఉద్యోగులచే "పెండింగు ప్రైజు" కలకం ప్రదర్శించి బహుమతులు యిచ్చారు.

భీముని పట్నంలో చోరీ

పోలీసుల అలసత్వం

భీమునిపట్నం, జూన్ 10

విశాఖజిల్లా భీమునిపట్నంలో మే 29 సాయంత్రం 7 గంటలకు దాణుకృష్ణిస్కూలుకు ఎదురుగా బీచ్ రోడ్ ఒక మునిసిపల్ ఉద్యోగి, అతనిభార్య కూర్చొని ఉండగా, ముగ్గురు వ్యక్తులు వారిదెసవచ్చి ఆమె గొంతు నొక్కి మెడలోవున్నబంగారుగొలుసు దొంగిలించారు.

ఆ ఉద్యోగి పోలీసువారికి అప్పగించిన నేరస్థుల వేలిముద్రలు కూడా చెప్పడమైనది. కాని పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు నేరముచేసినారని చెప్పబడిన వ్యక్తులను స్టేషనుకు పిలిపించడం గాని, పట్టుకోవడం గాని చేయక, ఆ పేరికి ఏస్థాగా చెలామణి అవుతున్న కొన్నిచోట్ల ఇంటికి వెళ్ళి నేరస్థులను స్టేషనుకు పంపుమని ప్రాధేయపడినట్లు తెలియవస్తున్నది. ఈ విధంగా నేరస్థులు మారి అగుపడుతూ, వస్తువు దొరకకుండా పుండుటకున్నూ పోలీసువారు అవకాశం కల్పించారు.నగిరిల్ యిన్‌స్పెక్టరు కూడా ఉపేక్ష వహించడంలో అంతర్యం బోధపడుటలేదు భీమునిపట్నంలో అనేక నేరాలు జరుగుతుండగా పోలీసువారు ఎందుకు పట్టుకుపోనలేదో అర్థంకావడం లేదు విధి అధికారులు వారి జవాబీరారకు అనేక సహాయపడ్డ పనిచేయడానికి ప్రాధాన్యత పోవుట కోదగినదిగా, ఈ ఘటన జరిగిన తర్వాత బీచ్‌కి వెళ్ళుటకు ప్రజలు భయపడుతున్నారు.

(వి. వి.)

రివెన్యూ అధికారుల అక్రమ శిస్తువసూలు చర్యపై నోటీసు

ఆళ్ళగడ్డ తాలూకా చాగలమర్రి గ్రామంలో

ఆళ్ళగడ్డ, జూన్ 10

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ తాలూకా చాగలమర్రి గ్రామం ఇటీవల శ్రీ యోగి తిమ్మన అను రైతుగారికి గ్రామ మున్సబువెళ్ళి భూమిశిస్తు యివ్వమని దిమాండుచేశారు. రైతు తనకు ఏ.2.63 భూమి మాత్రం కాల్బుర్గ క్రింద కలదని మరి, తప్పనిసరికు వాటికి మెట్టశిస్తు రేటు మేరకు యివ్వగలనని మరి, రూపాయి మేరకు యివ్వవలసిన పారాయణ తయారుచేసి యిస్తే పైకం చెల్లించడకు సిద్ధమని పున్నానని విన్నవించుకున్నాడు. రైతు విజ్ఞప్తిని లోపలేసి ఎలాటి నోటీసులు యివ్వకుండా జప్తుచేయడకు ముస్తాబు సిద్ధపడినారు. రైతుకు ఇతర ఆస్తులు వున్నవటికి పాడిబ్రతికు నిర్దాక్షిణ్యంగా జప్తుచేసుకొని వెళ్ళారు. రైతు కార్యకర్తలు వత్తిడి పరిచితంగా జప్తుచేసినట్లు ఒక రసీదు మాత్రం గ్రామస్థులకు యిచ్చారు.

రైతు నత్వరపే పోలీసువ్వారా నోటీసు యిచ్చారు.

పాడిబ్రతికు జప్తుచేయడం అక్రమమనీ, అందువల్ల దానిని తన స్వాధీనం వెంటనే చేయవలసిన, అందుకు తప్పక సివిల్, క్రిమినలు, పర్యాయ జపసమయమని ఆ నోటీసులో తెలుపబడింది.

దేవరకొండ ఆర్. టి. సి. డిపో కమిటీ ఎన్నికలు

దేవరకొండ జూన్ 10

నల్లగొండజిల్లా దేవరకొండ ఆర్.టి.సి. డిపో కమిటీ ఎన్నికలు జరిగినవి. ఈక్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీయుతులు జి టి హరి (కన్వీనర్) కె. సి. రెడ్డి. కె మీరుద్దీన్. స్వామిదాస్. ఆబ్దుల్లా నక్కుడు.

పోకురుమామిళ్ళకు విద్యుత్ సరఫరా ఆవశ్యకత

పోకురుమామిళ్ళ, జూన్ 11

కడపజిల్లా ఖమ్మేణు తాలూకాను విద్యుత్ శక్తి సరఫరా చేయాలని తాలూకా ప్రజలు ప్రకాశంయిస్తూ దాదా కాలంనుండి ఆందోళన చేస్తున్నారు. ఈ తాలూకాలోని ఖమ్మేణు, లక్ష్మీపురం మండలవారిచేత, చెన్నంపల్లె గ్రామాలలోను యితర గ్రామాలను, ప్రాంతాలను విద్యుత్ శక్తిలేదు.

ఈ తాలూకా ప్రజల జీవితం వ్యవసాయంపై ఆధారపడివుంది. ఎగువనగిలేరు, దిగువనగిలేరు ప్రాజెక్టు ప్రాంతాలు తప్ప మిగిలినతాలూకాలూ పూర్తిభాగం ప్రజలువ్యవసాయాధారపడి జీవిస్తున్నారు. తాలూకాలో పెద్ద ప్రాంతాలకు సంబంధించిన రైతులు ఆనకట్టలూ నష్టాలకు గురి అగుచున్నారు. ముఖ్యంగా నగిలేరు పట్టిన పుట్టు రేకలకుండ్ల మొదలుకొని తాలూకా సరిహద్దు గ్రామాలు అయిన ఎగువ రామాపురం, రెడ్డిపల్లె గ్రామాలవరకు ప్రతిసంవత్సరం కడుపు గుడుపుచ్చే ప్రాంతం. ఈ ప్రాంతం రైతుల బాధలు వర్ణనాతీతం, ఈ ప్రాంతంలో బావులకింద సన్న జొన్న, కంది, పుంస, పెసర, కొర్ర, రాగి మొదలైన మెట్టపంటలు పండిస్తారు. ఎక్కువ సంఖ్యలో బావులుండి కూడా విద్యుత్ శక్తిలేక అనేక ఇబ్బందులకు రైతులు గురిఅవుతున్నారు.

తాలూకాలోని తూర్పు భాగం, కాలువల్లో, గానుగపెంట మొదలుకొని వెంకటాపురం, నాగలాపుండ్ల వరకూవున్న ప్రాంతం బాగా ఖరీదు కలిగిన నారవంతమైన భూములు. ఆంధ్రప్రదేశ్ అంతటికి అత్యుత్తమమైన పసుపు పేపూడు పేట, రసాయి పేట గ్రామాలలో పండిస్తారు. అధిక సంఖ్యలో బావులువుండి, సారవంతమైన భూములలో వాణిజ్యపంటలైన, పసుపు, చెరకు, పుల్లి, పేపరు, పండించే యీ ప్రాంతంలో విద్యుత్శక్తి లేనిలోటు గ్రహించబడుతుంది. విద్యుత్శక్తి అందించినట్లయితే ఈలోయ ప్రాంతాన్ని సుక్షేత్రంగా మార్చివేయవచ్చును.

తాలూకాలో యిప్పటికే ఆమోదించివున్న పోకురుమామిళ్ళ స్కీము పోకురుమామిళ్ళనుండి రస్తాపోవున్న గ్రామాలకు కలపకూడా వున్న కలపకూడా స్కీము సరఫరా పథకం. గుంగన్నపల్లి స్కీము మొదలైనవి మూలపడిపోతున్నాయి యికనైక తాలూకాలోని అనేకప్రాంతాలకు నర్వే జరిపిస్తున్నారు. పోకురుమామిళ్ళనుండి 20 మైళ్ళదూరం వరకు పెండరోను, ఖమ్మేణు, సంతపేటలకు విద్యుత్శక్తి వున్నది.

తాలూకాలోనికి సబ్‌స్టేషన్ నిర్మించి మధ్యనున్న అన్ని ప్రాంతాలకు విద్యుత్ శక్తి అందించడం చాలా అవసరమైనప్పుడే ఈ ప్రాంతాలు అభివృద్ధి పథంలో పయనించగలవు. ఎక్కువ నంఖ్యలో రైతులు గ్రామాలు అయిన ఎగువ రామాపురం, రెడ్డిపల్లె గ్రామాలవరకు ప్రతిసంవత్సరం కడుపు గుడుపుచ్చే ప్రాంతం. ఈ ప్రాంతం రైతుల బాధలు వర్ణనాతీతం, ఈ ప్రాంతంలో బావులకింద సన్న జొన్న, కంది, పుంస, పెసర, కొర్ర, రాగి మొదలైన మెట్టపంటలు పండిస్తారు. ఎక్కువ సంఖ్యలో బావులుండి కూడా విద్యుత్శక్తిలేక అనేక ఇబ్బందులకు రైతులు గురిఅవుతున్నారు.

తాలూకాలోని తూర్పు భాగం, కాలువల్లో, గానుగపెంట మొదలుకొని వెంకటాపురం, నాగలాపుండ్ల వరకూవున్న ప్రాంతం బాగా ఖరీదు కలిగిన నారవంతమైన భూములు. ఆంధ్రప్రదేశ్ అంతటికి అత్యుత్తమమైన పసుపు పేపూడు పేట, రసాయి పేట గ్రామాలలో పండిస్తారు. అధిక సంఖ్యలో బావులువుండి, సారవంతమైన భూములలో వాణిజ్యపంటలైన, పసుపు, చెరకు, పుల్లి, పేపరు, పండించే యీ ప్రాంతంలో విద్యుత్శక్తి లేనిలోటు గ్రహించబడుతుంది. విద్యుత్శక్తి అందించినట్లయితే ఈలోయ ప్రాంతాన్ని సుక్షేత్రంగా మార్చివేయవచ్చును.

తాలూకాలో యిప్పటికే ఆమోదించివున్న పోకురుమామిళ్ళ స్కీము పోకురుమామిళ్ళనుండి రస్తాపోవున్న గ్రామాలకు కలపకూడా వున్న కలపకూడా స్కీము సరఫరా పథకం. గుంగన్నపల్లి స్కీము మొదలైనవి మూలపడిపోతున్నాయి యికనైక తాలూకాలోని అనేకప్రాంతాలకు సర్వే జరిపిస్తున్నారు. పోకురుమామిళ్ళనుండి 20 మైళ్ళదూరం వరకు పెండరోను, ఖమ్మేణు, సంతపేటలకు విద్యుత్శక్తి వున్నది.

తాలూకాలోనికి సబ్‌స్టేషన్ నిర్మించి మధ

బెల్‌గ్రేడ్‌లో భారత రాష్ట్రపతికి ఘన స్వాగతం

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ప్రభృతులచే

బెల్‌గ్రేడ్, జూన్ 10

యుగోస్లావియాలో ఐదు రోజుల పాటు పర్యటించడానికి వచ్చిన భారత రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌కు బెల్‌గ్రేడ్ విమానాశ్రయంలో నేడు ఘనస్వాగతం లభించింది.

యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, ఆయన సతీమణి యితర అధికారులు, ఉద్యోగులు స్వాగతం చెప్పారు.

విమానాశ్రయాన్ని భారత - యుగోస్లావియాజాతీయతాకాలతోరణాలతో అలంకరించారు. యుగోస్లావియా దూతగంలో భారత రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ ప్రయాణం చేస్తున్న విమానం ప్రవేశించగానే యుగోస్లావియా ఫైటర్ విమానాలు యెదురేగి తోడ్కొని వచ్చాయి.

డా॥ జాకీర్‌హుస్సేన్ మార్షల్ టిటోతో ప్రసంగ వర్తిస్తిపై చర్చలు జరుపుతారు.

ఈసంవత్సరం యిలా చర్చలుజరపడం యిది రెండవసారి. గత జనవరిలో న్యూఢిల్లీలో ఉభయుల మధ్య సంప్రదింపులు జరిగిన విషయం పాఠకులెరిగినదే.

మార్షల్ టిటో డా॥ జాకీర్ హుస్సేన్‌ను, దిడింజి ఎరిసర ప్రాంతంలో వున్న రాజభవనానికి తోడ్కొని వెళ్ళారు. జాకీర్‌హుస్సేన్ యిక్కడ రెండు రోజులపాటు వుంటారు.

ప్రజలు వీధులలో బారులుదీరి నిలబడి జాకీర్ హుస్సేన్‌కు స్వాగతం చెప్పారు. న్యూబెల్‌గ్రేడ్‌లోని యూనివర్శిటీ బయట విద్యార్థులు బారులుదీరి నిలబడి "టిటో మాతోనే వున్నాడు" అని నినాదాలిచ్చారు.

భారత రాష్ట్రపతి, యుగోస్లావియా అధ్యక్షుడు నల్లని మెర్సిడెస్ కారులో ఒకరి ప్రక్కన ఒకరు నిలబడి బెల్‌గ్రేడ్ ప్రజల స్వాగతాలను అందుకున్నారు.

పౌర సన్మానం

తమ దేశ రాజధానిని సందర్శిస్తున్న భారత రాష్ట్రపతికి నేడు బెల్‌గ్రేడ్ నగర పాలక సంస్థ పౌర సన్మానం జరపింది.

నగర మేయర్ డాకరు హుస్సేన్‌కు ఒక స్వర్ణపతకాన్ని అందజేసి, ఆయనను గొప్ప స్వాతంత్ర్యయోధుడని, అంతర్జాతీయ శాంతి సహకారాలకోసం కృషి చేస్తున్న మహావ్యక్తి అని వ్యవస్థితిలోనారు.

భారత రాష్ట్రపతి భారత యుగోస్లావియా దేశాలమైత్రి హృదయపూర్వకంగా కాంక్షించే వ్యక్తి అని ఆయన కొనియాడారు.

డాక్టర్ హుస్సేన్ ప్రసంగం

సన్మానానికి సమాధానంగా భారత రాష్ట్రపతి నగర పాలక సంస్థవారికి కృతజ్ఞతలు తెలిపారు

బెల్‌గ్రేడ్ చరిత్రలో ప్రసరించిన అనేక ప్రభావాలను తనలో జీర్ణించుకుని, తన స్వంత వ్యక్తిత్వాన్ని రూపొందించుకున్న నగరం అని ఆయన అన్నారు.

బెల్‌గ్రేడ్ ఎంత ప్రాచీన గరమో, అంత తరుణ నగరంకూడా; అని ఆజేయమైన యుగోస్లావియా జాతీయోద్యమానికి ప్రతీక అని డాక్టర్ హుస్సేన్ అన్నారు

అజ్ఞాత యోధులకు శ్రద్ధాంజలి

ఈ పౌర సన్మానానికిముందు రాష్ట్రపతి యుగోస్లావియా అజ్ఞాత యోధుల సమాధిని సందర్శించి, ఆ సమాధిపై గౌరవపూర్వకంగా పుష్పగుచ్ఛాన్ని వుంచారు.

ఆ తరువాత ఆయన తమ విడిదిలో యుగోస్లావియాలో నివసిస్తున్న కొందరు భారతీయులను కలుసుకుని సంభాషించారు.

కింగ్ హంతకునిపై లండన్ కోర్టులో ఛార్జిషీటు

లండన్, జూన్ 10

అమెరికన్ నీగ్రో నాయకుడు డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్‌ను హత్య చేసినట్లు అనుమానింపబడిన వ్యక్తి నేడు లండన్ కోర్టులో రెండు నిముషాలపాటు ప్రవేశపెట్టారు. జూన్ 18 వరకు ఆతని రిమాండ్ చేశారు.

ఆ వ్యక్తిని కోర్టులో ప్రవేశపెట్టేముందుగా స్కాట్‌లాండ్ యార్డ్ పెద్దఎత్తు రక్షణ ఏర్పాటు జేసింది.

మెంఫెస్‌లో జరిగిన కింగ్ హత్యలో ప్రధాన అనుమానితుడైన జేమ్స్ ఎంథెరేను మేజిస్ట్రేటు కోర్టులో ప్రవేశపెట్టినప్పుడు వందమందికి పైగా పోలీసులు రక్షణగా వున్నారు. పోర్టబుల్ పాస్‌పోర్టు, సర్టిఫికెట్ లేకుండా ఆ వ్యక్తివద్ద వున్నట్లు ఆరోపణలు చేయబడినవి.

బ్రస్సెల్స్ వెళ్ళేందుకు లిబ్సన్‌నుండి గత శనివారం నాడు లండన్ విమానాశ్రయానికి వచ్చినప్పుడు ఆయనను అరెస్టు చేసిన విషయం పాఠకులకు విదితమే.

కడపునివారణకు పిల్లలకు మధ్య వడేశ్ ప్రభుత్వం 200000 బిస్కెట్లాన్ని కేటాయించింది

• • •

తమకు ప్రవేశ అంపెన్సు ఇవ్వనిచోటు నెల 30 వ తేదీ తరువాత ఎప్పుడైనా ప్రత్యక్ష అంబోధనకు తలపడుతామని గోవా ప్రభుత్వోద్యోగులు ప్రకటించారు.

కుష్ఠురోగం గురించి భారతీయ విద్యార్థి వ్యాసం

మాస్కో, జూన్ 11

మాస్కోలోని యునైటెడ్ నేషన్స్ విశ్వ విద్యాలయంలోని వైద్య విద్యార్థుల శాస్త్ర విజ్ఞాన సభలో డార్జి మాయ్యా అనే భారతీయ విద్యార్థి కుష్ఠురోగ నివారణ నమూనాలమీద ఇటీవల ఒక శాస్త్ర వ్యాసం చదివారు.

కుష్ఠు బాలా ప్రమాదకరమైన జబ్బు. ప్రాచ్య దేశాలలో ఇది బాలా వ్యాప్తంగా వుంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ సమాచారం ప్రకారం యీనాడు ప్రపంచం మొత్తంమీద 12.13 మిలియన్ల కుష్ఠు రోగులున్నారు. వీరిలో 1 లక్ష మంది ఇండోనేషియాలోనూ, ఒకటిన్నర మిలియన్ల మంది భారతదేశంలోనూ వున్నారు. ప్రపంచవారి అభిప్రాయంలో వున్న ఓషియానా దీవులు కొన్నింటి జనాభాలో 35.40 శాతం మంది కుష్ఠులో బాధపడుతున్నారు.

